RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష
# ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక (RNI:TGTEL/25/A1032) తెలుగు దినపత్రిక మరియు ప్రజా గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.



Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 49 పేజీలు: 08 ఆదివారం 03 ఆగస్టు 2025




# స్వాతంత్ర్య ఉద్యమంతో పుట్టింది కాంగ్రెస్..

ప్రజా గొంతుక డెస్క్ రేవంత్ రెడ్డి తన ప్రసంగాన్ని కాంగ్రెస్ పార్టీ చారిత్రక ప్రాధాన్యతతో ప్రారంభించారు. "ఈ దేశానికి స్వాతంత్ర్యం రాకముందే కాంగ్రెస్ పార్టీ ఉంది. బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడి, దేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చిందే కాంగ్రెస్ పార్టీ. ఈ విషయాన్ని బీజేపీ వాళ్లకు గుర్తు చేస్తున్నా" అని ఆయన స్పష్టం చేశారు. దేశంలో ప్రస్తుతం ఎన్నికల్లో పోటీ చేస్తున్న ఇతర అన్ని రాజకీయ పార్టీలు – బీజేపీ, బీఆర్ఎస్, జేడీ(యూ), బీజేడీ, ఆర్జేడీ వంటివి – దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాతే ఏర్పడ్డాయని, కాంగ్రెస్ మాత్రమే స్వాతంత్ర్య ఉద్యమంతో పుట్టిందని రేవంత్ రెడ్డి తేల్చి చెప్పారు. అంతేకాకుండా, "ఈ దేశానికి స్వాతంత్ర్యం అందించిన పార్టీ కాంగ్రెస్. ఈ దేశానికి రాజ్యాంగాన్ని ఇచ్చిన పార్టీ కాంగ్రెస్" అని కాంగ్రెస్ పార్టీ దేశ నిర్మాణంలో పోషించిన కీలక పాత్రను గుర్తు చేశారు.వచ్చే ఎన్నికల్లో రాహుల్ గాంధీ మోదీని కుర్చీ నుంచి దింపేస్తారు" అని రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.






# బీసీలను మోసం చేసిన రేవంత్ రెడ్డి

ప్రజా గొంతుక డెస్క్ కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌లో అనేక అంశాలున్నాయి. స్థానిక సంస్థల్లో, విద్యా, ఉద్యోగ అవకాశాల్లో బీసీలకు 42 శాతం ఇస్తామని హామీ ఇచ్చారు. రేవంత్ రెడ్డి ఓటమిని అంగీకరించారు. రేవంత్ రెడ్డిని అర్థం చేసుకోలేకపోయామనీ, మోస పోయామని ప్రజలు అనుకుంటున్నారు.రిజర్వేషన్ల పేరుతో రేవంత్ రెడ్డి బీసీలను నిలువునా మోసం చేస్తున్నారు.

# మరో 2 బ్యాంకులు విలీనం

ప్రజా గొంతుక డెస్క్ దేశీయ కోఆపరేటివ్ బ్యాంకింగ్ సెక్టార్‌లో కీలక పరిణామం చోటు చేసుకుంది. న్యూ ఇండియా కో ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్ సర్వస్వత్ కో ఆపరేటివ్ బ్యాంకులు విలీనమవుతున్నాయి.




రెండు బ్యాంకుల వాలంటరీ విలీనానికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తాజాగా ఆమోదం తెలిపింది. ఈ రెండు బ్యాంకులు ముంబై కేంద్రంగా కార్యకలాపాలు సాగిస్తున్నాయి.

# దేవగౌడ మనవడికి జీవితఖైదు



ప్రజా గొంతుక డెస్క్ ప్రత్యేక కోర్టు జనతాదళ్ (సెక్యులర్) నాయకుడు, మాజీ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణకు జీవిత ఖైదు విధించింది. హొళెనరసిపుర రూరల్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన మొదటి అత్యాచార కేసులో ఈ శిక్ష పడింది.మాజీ ప్రధాని హెచ్‌డి దేవెగౌడ మనవడు ప్రజ్వల్ రేవణ్ణను శుక్రవారం ఈ కేసులో దోషిగా తేల్చింది న్యాయస్థానం. శనివారం జీవితఖైదు శిక్ష ఖరారు చేసింది.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
ఆదివారం 03 ఆగస్టు 2025




# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,ఆగస్టు 02: మెదక్ జిల్లా.శివంపేట మండలం, దొంతి గ్రామానికి చెందిన కొనింటి మల్లయ్య కు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు మంజూరు కై కృషి చేసిన నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి, మంజూరైన చెక్కును దొంతి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు భువన గారి శ్రీనివాస్ చేతుల మీదుగా లబ్ధిదారునికి పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆనంద్ గుప్తా,భూపాల్ రెడ్డి,శ్రీకాంత్, రాజు, బాబు రాములు,యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జననేత నవీన్ గుప్తా జన్మదిన వేడుకలు.




భారీ ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించిన పివిన్జి యువసేన సభ్యులు. ముఖ్య అతిథిగా హాజరైన నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి. శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, ఆగస్టు 02: మెదక్ జిల్లా.శివంపేట ముద్దుబిడ్డ, మండల ప్రజల ఆపద్బాంధవుడు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, 24 గంటలు మండల ప్రజలకు అందుబాటులో ఉంటూ అన్నా అని అడిగిన వెంటనే సహాయం అందిస్తూ మండల ప్రజల ఆధార అభిమానాలు విశేషంగా ఉన్నటువంటి గొప్ప నాయకుడు, నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి ముఖ్య అనుచర్యుడు, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తన శాయశక్తుల కురిచేస్తున్నటువంటి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా సందర్భంగా జన్మదిన వేడుకలను పివిన్జి యువసేన సభ్యులు భారీ ఊరేగింపుతో, డీజే చప్పులతో, భారీ గజమాలతో, నవీన్ గుప్తను, ఆవుల రాజిరెడ్డి లను ఘనంగా సత్కరించి తన స్వగృహం వద్ద ఘనంగా నిర్వహించిన పివిన్జి యువసేన సభ్యులు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి శాలువతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రెడ్డిపల్లి ఆంజనేయులు గౌడ్ ,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు చింతల వెంకట్రామిరెడ్డి, చింతల కర్ణాకర్ రెడ్డి, నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు కమలా పూల్ సింగ్, మాజీ జెడ్పిటిసి లక్ష్మి కాంతం, గోమారం తాజా మాజీ సర్పంచ్ లావణ్య మాధవరెడ్డి, శివంపేట గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు వారాల గణేష్, వంజరి గౌరీ శంకర్, బీచ్కుందు అంజయ్య, బిజిలిపురం సత్తయ్య, కమలయ్య గారి వెంకటేష్, వజ్జ శ్రీను, మాజీ కోఆప్షన్ సభ్యులు దావుద్, పోతారం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పుట్టా మహేందర్, ఇసుగారి అరుణ్ కుమార్, ఈసారపు శ్రీనివాస్ గౌడ్, బాసంపల్లి ప్రభులింగం, ఈసారపు రాజా గౌడ్, వర్రే మల్లేష్, దేవనబోయిన కృష్ణ, లస్కర్ ఆంజనేయులు, బుర్ర మురళి గౌడ్, మండలంలోని వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు, నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై నవీన్ గుప్తా కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# బీసీ అంశాలను తూచా తప్పకుండా కాంగ్రెస్ సర్కార్ అమలు చేయాలి




ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల పట్టణంలో శనివారం బీసీ సంఘాల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టిన బీసీ అంశాలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన తెలియజేసినాడు అనంతరం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మేము అధికారంలోకి వస్తే మ్యానిఫెస్టోలో పెట్టిన బీసీ అంశాలను నెరవేరుస్తానని హామీ ఇచ్చి అధికారం చేపట్టి 18 నెలలు అవుతున్న ఏ ఒక్క హామీని అమలు చేయకపోవడం అంటే కేవలం బీసీ సమాజాన్ని మభ్యపెట్టడం అవుతుంది ఇప్పటికైనా ఈ అంశాలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తున్నాం బీసీ అంశాలుబీ 1. మొదటి అసెంబ్లీ సెషన్ లోనే చట్టబద్ధమైన హోదాతో మహాత్మ జ్యోతిబాపూలే బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటు చేస్తామని 2. ప్రభుత్వ సివిల్ కన్స్ట్రక్షన్ మెంటెనెన్స్ కాంట్రాక్టులలో బీసీలకు 42 శాతం , రిజర్వేషన్లు కల్పిస్తామని 3. చిరు వ్యాపారులకు విద్యార్థుల ఉన్నత విద్య కోసం 10 లక్షల వరకు పూచి కత్తులేని వడ్డీ లేని రుణాలు ఇస్తామని చెప్పడం జరిగింది 4. బీసీ కార్పొరేషన్లు అలాగే ఫెడరేషన్ల కింద నమోదైన ప్రతి సొసైటీకి ఎన్నికల నిర్వహణ మరియు 10 లక్షల ఆర్థిక సహాయం 5. అన్ని జిల్లా కేంద్రాలలో 50 కోట్లతో కన్వెన్షన్ హాల్ ప్రెస్ క్లబ్ స్టడీ సర్కిల్ లైబ్రరీల క్యాంటీన్లతో కూడిన ప్రొఫెసర్ జయశంకర్ బీసీ ఐక్యత భవనాలు ఈ ఐక్యత భవనాలలోనే బీసీ సంక్షేమ శాఖ కార్యాలయాల ఏర్పాటు చేస్తామని అనేక అంశాలను మానిఫెస్టోలో పెట్టి బీసీ ఓట్లతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత హామీలను విస్మరించడం అంటే బీసీ సమాజాన్ని మభ్యపెట్టడమే అవుతుంది ఇప్పటికైనా ఈ అంశాలను తూచా తప్పకుండా అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాం లేనిపక్షంలో ఈ అంశాలను బీసీ సమాజం దృష్టికి తీసుకువెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బీసీ సమాజం ముందట దోషిగానిలబెడతామనిహెచ్చరిస్తున్నాం. ఈ కార్యక్రమంలో , జిల్లా అధ్యక్షులు గుమ్ముల శ్రీనివాస్ రాష్ట్ర నాయకులు గజ్జెల్లి వెంకన్న, జిల్లా కార్యదర్శి శాఖ పురం భీమసేన్, ఏదునూరు రమేష్, కీర్తి బిక్షపతి, చంద్రగిరి చంద్రమౌళి, రంగు అశోక్, గుండా రాజమల్లు, వేముల అశోక్, ఆరెందుల రాజేశం, అంకం సతీష్, జక్కం పూర్ణచందర్, తదితరులు నాయకులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ సలహాదారులు చేతులు మీదుగానూతన రేషన్‌కార్డులపంపిణి


కామారెడ్డి ప్రజాగొంతుక. ప్రతినిధి. కరుణాకర్.కామారెడ్డి జిల్లా 02-08-2025 కామారెడ్డి నియోజకవర్గం భిక్నూర్ మండలకేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో నూతన రేషన్ కార్డులు లబ్దిదారులకు పంపిణి కార్యక్రమంలో పాల్గొని లబ్దిదారులకు నూతన రేషన్ కార్డులు పంపిణి చేసిన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ

# హ్యూమన్ రైట్స్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడి జన్మదిన వేడుకలు



(నల్గొండ జిల్లా ప్రతినిధి) షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్ :ఆగస్టు: 02 నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం పేరూరు గ్రామ వాస్తవ్యులు నల్లగొండ జిల్లా ఆర్యవైశ్య యువజన సంఘం ఉపాధ్యక్షులు పేరూరు చెన్నకేశవ స్వామి ఆలయ కోశాధికారి హ్యూమన్ రైట్స్ పబ్లిక్ ప్రొడక్షన్ సర్వీస్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వాసవి క్లబ్ డిస్టిక్ ఇన్చార్జి యువ నాయకుడు కొండూరు శోభన్ బాబు ఆర్యవైశ్య యువ నాయకులు జన్మదిన వేడుకలు హాలియా మున్సిపాలిటీ పరిధిలో 01.08.2025 న ఆర్యవైశ్య సంఘ ఆధ్వర్యంలో వాసవి క్లబ్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జన్మదిన వేడుకలను నిర్వహించారు ఈ సందర్భంగా కేక్ ఫ్రూట్ కట్ చేసి శాలువాతో సత్కరించారు ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మండల అధ్యక్షులు వీరమల్ల కృష్ణయ్య జిల్లా ఉపాధ్యక్షులు చీదల్ల లింగయ్య ఆర్యవైశ్య మండల కోశాధికారి పాంపాటి శ్రీనివాస్ కొండూరు వెంకటేశ్వర్లు యాద ఈదయ్య మంచుకొండ శ్రీనివాస్ ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు మంచుకొండ ప్రభాకర్ నీలాంటిశ్రీనివాస్ వాసవి క్లబ్ రీజియన్ చైర్మన్ బచ్చు సతీష్ సముద్రాల అరవింద్ కేస శేఖర్ చిట్టి ప్రోలు సురేందర్ జోన్ చైర్మన గందె మహేష్ వాసవి క్లబ్ అధ్యక్షులు గట్టు వెంకటేశ్వర్లు ఆర్యవైశ్య సంఘం నాయకులు వాసవి క్లబ్ సభ్యులు స్నేహితులు బంధువులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు


# గని ప్రమాదంలో మృతి చెందిన కార్మికుని కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుంది కార్మిక శాఖ మంత్రి వివేక వెంకటస్వామి





ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల జిల్లా మందమర్రి శనివారం కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి సింగరేణి కె.కె.5 మైన్లో విధులు నిర్వహిస్తున్న కార్మికుడు రాచపల్లి శ్రవణ్ నిన్న సాయంత్రం 20 డిప్ 32 ఆఫ్ లెవెల్ వద్ద సైడ్ వాల్ కూలిపోయిన ఘటనలో దురదృష్టవశాత్తు ప్రాణాలు కోల్పోయిన విషాద ఘటనపై మందమర్రి ఏరియా రామకృష్ణాపూర్ హాస్పిటల్ లో మృతదేహానికి నివాళులు అర్పించి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు ఆయన కుటుంబ సభ్యులతో మాట్లాడి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.ప్రతి కార్మికుడు మన సొంత కుటుంబ సభ్యుడే. వారి త్యాగం అసాధారణం. వారి రక్తం బొదిదిబ్బల్లోనే కాదు ఈ రాష్ట్ర అభివృద్ధిలో కూడా కలిసి ఉంది అని బాధిత కుటుంబానికి అన్ని విధాలుగా ఆర్థిక, న్యాయ, ప్రభుత్వ సహాయాన్ని అందించేందుకు హామీ ఇచ్చారు. కుటుంబ సభ్యుల కోసం తక్షణ పరిహారం, ఒకరు ఉద్యోగావకాశం పనివేళ భద్రతా ప్రమాణాలపై విచారణ కోసం అధికారులను ఆదేశించారు.సింగరేణి కార్మికుల భద్రత పట్ల రాష్ట్ర ప్రభుత్వం పూర్తి కట్టుబాటు కలిగి ఉందని ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా సాంకేతిక, భద్రతా పరంగా తగిన సంస్కరణలు తీసుకురావాలని సింగరేణి కంపెనీ ఉన్నతాధికారులను మంత్రి ఆదేశించారు మంత్రి వెంట ఏఐటియుసి ప్రధాన కార్యదర్శి వాసిరెడ్డి సీతారామయ్య స్థానిక నాయకులు పాల్గొన్నారు

# నిజాంసాగర్ జలాశయం వద్ద ఎకో టూరిజంకు చర్యలు చేపట్టండి. జిల్లా కలెక్టర్. ఆశీష్ సంఘ్వాన్



కామారెడ్డి ప్రజాగొంతుక. ప్రతినిధి. కరుణాకర్ నిజాంసాగర్ జలాశయం వద్ద 9 కోట్ల 98 లక్షల రూపాయలతో ఎకో టూరిజం అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ టూరిజం కార్పొరేషన్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ టూరిజం కార్పొరేషన్ అధికారులతో సమావేశం నిర్వహించి స్వదేశ్ దర్శన్ కార్యక్రమంలో భాగంగా నిజాంసాగర్ జలాశయం వద్ద ఎకో టూరిజం అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం 9 కోట్ల 98 లక్షల రూపాయలను మంజూరు చేయడం జరిగిందని అన్నారు. నిజాంసాగర్ జలాశయం వద్ద ఇప్పటికే 12 ఎకరాల 30 గంటల భూమిని ఎకో టూరిజం అభివృద్ధికి సేకరించడం జరిగిందని గుర్తించిన ఆ స్థలంలో వెంటనే భూమి చదును, పిచ్చి మొక్కల తొలగింపు పనులు త్వరగా పూర్తి చేసి ఎకో టూరిజం అభివృద్ధిలో భాగంగా డీలక్స్ రూమ్ లు, సూట్ రూమ్ లు, స్పా మరియు యోగా సెంటర్, రెస్టారెంట్, డార్మెటరీ, మెయిన్ ఎంట్రెన్స్ ఆర్చ్, థీమ్ గార్డెన్ మరియు చిన్న పిల్లల ప్లే ఏరియాల నిర్మాణాల కోసం శంకుస్థాపనకు సిద్ధం చేయాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ టూరిజం కార్పొరేషన్ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో టూరిజం కార్పొరేషన్ డిఈ విద్యాసాగర్, ఏఈ సోహెల్, జిల్లా టూరిజం అధికారి జగన్నాథం పాల్గొన్నారు.

# ఎస్టి విద్యార్థులు హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ బేగంపేట మరియు రామంతపూర్ లలో ప్రవేశం కొరకుదరఖాస్తుల ఆహ్వానం

కామారెడ్డి ప్రజాగొంతుక. ప్రతినిధి. కరుణాకర్కామారెడ్డి 02 ఆగస్టు 2025. 2025-2026 విద్యా సంవత్సరంనకు హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ బేగంపేట్ మరియు రామంతపూర్ నందు 1వ తరగతి ఇంగ్లీష్ మీడియం నందు మాత్రమే ప్రవేశమునుకై షెడ్యూల్డ్ తెగల వారు (%బా% ) (3) బాలురు(3) బాలికలకు మొత్తం 6 సీట్లు కలవని హైదరాబాద్ పబ్లిక్ స్కూల్లో ప్రవేశం పొందాలనే ఆసక్తి గలవారు కుల, ఆదాయ మరియు స్థానికత ధ్రువీకరణ పత్రాలను జతచేసిన దరఖాస్తులు ఫారాలను తేదీ 08-08-2025 సాయంత్రము 5:00 లోపు జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి రూమ్ నెంబర్ 208, కలెక్టర్ కార్యాలయం కామారెడ్డి నందు సమర్పించవలెను. తేదీ 01-06-2018 నుండి 31-05-2019 లోపల జన్మించిన వారికి మాత్రమే దరఖాస్తు చేసుకోవడానికి అర్హత గలదు. పూర్తి వివరాలకొరకు కామరెడ్డి కలెక్టరేట్ లో గల డిటిడిఓ కార్యాలయంలో సంప్రదించాలని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి సతీష్ యాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



## గడువు ముగిసిన మందులను రోగులకు ఇవ్వరాదని జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్ వాన్ వైద్య అధికారులను ఆదేశించారు.



కామారెడ్డి ప్రజాగొంతుక. ప్రతినిధి.కరుణాకర్ శనివారం జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ కామారెడ్డి మండలంలోని దేవన్పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో గల క్యాసంపల్లి ఆయుష్మంన్ ఆరోగ్య కేంద్రన్ని (ఉప ఆరోగ్య కేంద్రాన్ని) ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. ఆయుష్మంన్ ఆరోగ్య కేంద్రలో (ఉప ఆరోగ్య కేంద్రాన్ని) అందుతున్నటువంటి సేవల గురించి ఆరా తీశారు. రక్త పరీక్షల గదిని పరిశీలించి అవసరమైన వారికి ప్రాథమికంగా వైద్య పరీక్షలు కచ్చితంగా చేయాలని అన్నారు. అదేవిధంగా డ్రగ్ స్టోర్ ను పరిశీలించి వర్షాకాలంలో అధికంగా ఉపయోగపడే జ్వరం, విరేచనాలు, దగ్గు,జలుబు తదితర వ్యాధుల మందులను ఎప్పుడూ అందుబాటులో ఉంచాలని, కాలం చెల్లిన మందులను ఉపయోగించారని ఆదేశించారు. వ్యాక్సినేషన్ గదిని పరిశీలించి గర్భిణీలకు, చిన్నారులకు నిర్ణీత సమయాలలో వ్యాక్సినేషన్ వేయాలని సూచించారు. రోజు ఎంతమంది అవుట్ పేషంట్లు ఈ ఆస్పత్రికి వస్తున్నారని అడిగి సీజనల్ వ్యాధులు ప్రభలే అవకాశాలు ఎక్కువగా ఉన్నందున వైద్యులు, వైద్య సిబ్బంది నిరంతరం అందుబాటులో ఉండాలని జిల్లా కలెక్టర్ ఆదేశించినారు.. ఆసుపత్రిలో వివిధ విభాగాలలో అందుచున్నటువంటి సేవల గురించి తెలుసుకుని సంతృప్తి చెందడం జరిగింది..విధుల పట్ల అలసత్వం గానీ అశ్రద్ధ వహించినటువంటి సిబ్బంది పట్ల కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్య శాఖ అధికారి డాక్టర్ పి చంద్రశేఖర్ ను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి ఆవరణలో ఏర్పాటుచేసిన వాన నీటి ఇంకుడు గుంతను పరిశీలించారు. గ్రామంలో అపరిశుభ్ర వాతావరణం ఏర్పడకుండా క్రమం తప్పకుండా పారిశుద్ధ్య కార్యక్రమాలను నిర్వహించాలని ఇంచార్జి పంచాయతీ సెక్రెటరీని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉప వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రభు కిరణ్, దేవన్పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ జోహా ముజీబి, క్యాసంపల్లి ఉప ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ మీనాక్షి దేవి ఉన్నారు.

## ప్రజా సమస్యల కృషికి కృషి చేస్తానన్న ఎమ్మెల్సీ



కుత్బుల్లాపూర్ ఆగస్టు 02(ప్రజా గొంతుక) కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, యువకులు, వివిధ కాలనీల సభ్యులు, తదితరులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ను కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు.వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలియజేశారు.అదే విధంగా పలు ప్రాంతాలలో జరగబోయే వివిధ శుభకార్యాల వేడుకలు, బోనాల ఉత్సవాల వేడుకల్లో పాల్గొనాలని పలువురు ఆహ్వాన పత్రికలను అందజేశారు.శనివారం చర్చ్ గాగిల్లాపూర్ బీఆర్ఎస్ నాయకులు రంజిత్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా ఎమెల్సీ శంభీపూర్ రాజు ను కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ ను కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేయించి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఉజ్వలా గ్యాస్ పథకం పేద మహిళలకు వరం. ఇసాయిపేట నరేష్



రామారెడ్డి ప్రజాగొంతుక. ప్రతినిధి.నరేష్ మాట్లాడుతూ ఉజ్వలా గ్యాస్ తో, భారత్ కి ఉజ్వల భవిష్యత్తు. పొగబారిన బతుకులలో వెలుగులు నింపిన మోదీ. దారిద్య రేఖకు దిగువన ఉన్న పేద ప్రజల జీవితాన్ని సుఖమయం చేసేందుకు, వారి ఆరోగ్యాన్ని కాపా డడంతో పాటు పర్యావరణ పరిరక్షణ కోసం 2016 మే 1న కేంద్రంలోని బీజేపీ సర్కారు 'పీఎం ఉజ్వల యోజన'ను ప్రవేశపెట్టింది. 2019 సెప్టెంబర్ వరకు దేశవ్యాప్తంగా ఎనిమిది కోట్లకు పైగా ఇండ్లకు ఉచితంగా గ్యాస్ కనెక్షన్లు ఇవ్వాలని టార్గెట్ గా పెట్టుకున్నాను. కేవలం ఏడు నెలల లోనే ఉజ్వల యోజన కింద గ్యాస్ కనెక్షన్లు ఇచ్చి దేశంలో ఎనిమిది కోట్లకు పైగా ఆడబిడ్డలను కట్టెల పొయ్యి, పొగ నుంచి విముక్తి చేశారు. గతంలో కట్టెల పొయ్యిపై వంట చేసి అష్ట అష్ట కష్టాలు పడుతూ మహిళలు సగం రోజు వంట గదిలోనే గడిపేవారు.ప్రధాని మోడీ అధికారంలోకి వచ్చాక ఆడబిడ్డల కట్టెల పొగను, కష్టాలను దూరం చేసారు. గతంలో కట్టెల, బొగ్గు, పిడకల పొయ్యిలతో వంట చేయడంతో వచ్చే పొగతో దేశవ్యాప్తంగా యేటా సుమారు ఐదు లక్షల మంది చనిపోతున్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక చెప్పింది. అందులో ఎక్కువ గా మహిళలే ఉండేవారు.ఇటీవల దేశంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉజ్వల యోజనతో మహిళలకు శ్వాసకోశ, ఊపిరితిత్తుల సంబంధించిన వ్యాధులు 28 శాతంతగినట్లుగా ప్రపంచ ఆరోగ్య సంస్థకు చెందిన ఇండియన్ టెస్ట్ సొసైటీ, టెస్ట్ రీసెర్చ్ ఫౌండేషన్ ఈ మధ్యకాలంలో నివేదికలు వెల్లడించింది..గతంలో ఎంపీకి యేటా 25 గ్యాస్ కనెక్షన్ కూపన్లు ప్ర భుత్వము ఇచ్చేది. వారు తమ పార్లమెంట్ పరిధిలో 25 కూపన్లు 25 కుటుంబాలకు ఇవ్వడమే గర్వంగా భావించే వారు. బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు గత ప్రభుత్వం పదేండ్లు 2014 వరకు దేశంలో కేవలం 13 కోట్ల మందికే గ్యాస్ కనెక్షన్లు ఉండేవి, ప్రధానమంత్రి సరేంద్ర మోడీ అధికారం చేపట్టిన తరువాత పీఎం ఉజ్వల యోజన, ప్రధానమంత్రి ఉజ్వల యోజన 2.0 ద్వారా రేషన్ కార్డు ఉండి 18 యేండ్లు నిండిన మహిళల కుటుంబాలకు ఉచితంగా గ్యాస్ కనెక్షన్లు ఇవ్వడంతో, గత పదేండ్లలో యేండ్లలో దేశవ్యాప్తంగా 12 కోట్ల కు టుంబాలకు గ్యాస్ కనెక్షన్లు అందించారు.

## చాకరిమెట్ల దేవస్థానంలో అన్న వితరణ కార్యక్రమం.





శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, ఆగస్టు 02 మెదక్ జిల్లా శివంపేట మండల కేంద్ర వాస్తవ్యులు కొడకంచి శ్రీనివాస్ గౌడ్, రవీందర్ గౌడ్, నరసింహ గౌడ్, మరియు కుటుంబ సభ్యులు వారి తండ్రి గారు కీర్తిశేషులు స్వర్గీయ కొడకంచి సత్యా గౌడ్ జ్ఞాపకార్థం అన్న వితరణ కార్యక్రమాన్ని శ్రీ ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శివంపేట మండలం, చిన్న గొట్టిముక్కుల గ్రామ సమీపంలోని గల చాకరిమెట్ల శ్రీ సహకార ఆంజనేయ స్వామి దేవాలయంలో శ్రావణ మాసం పురస్కరించుకొని ప్రతి ఏటా నిర్వహించే మాదిరిగానే ఈ సంవత్సరం కూడా ప్రతి శ్రావణ శనివారం రోజున అన్న వితరణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంది. ఆలయ ఫౌండర్ చైర్మన్, ప్రధాన పూజారి ఆంజనేయ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు, సత్యనారాయణ స్వామి వ్రతాలు, ఆంజనేయ స్వామి వారికి అభిషేకాలు, హెూమము,చందనము విశిష్ట పూజా కార్యక్రమాలు ఆలయ అర్చకులు వేదమంత్రాలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో సారా శ్రీనివాస్, ఆలయ అర్చకులు, సిబ్బంది, భక్తులు పెద్ద సంఖ్యల్లో ఆలయానికి విచ్చేసి తీర్థప్రసాదాలు స్వీకరించి అన్న వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.





## గోవిందపురం గ్రామంలో 180 రేషన్ కార్డుల పంపిణీ

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావుకాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మక చేపట్టిన ఆహార భద్రత కార్డును రాష్ట్రంలో ప్రతి పేదవాడుకు రేషన్ కార్డు కావాలని సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరిగింది. గోవిందాపురం గ్రామంలో మాజీ సర్పంచ్ ఉమ్మినేని బాబు సెక్రటరీ మురళి చేతులు మీదుగా రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరిగింది గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాలలో ఒక్క రేషన్ కార్డు ఇచ్చిన దాకా లేవు గోవిందపురంలో 180 కొత్త రేషన్ కార్డులు మంజూరు అయినవి లబ్ధిదారులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి డిప్యూటీ సీఎం బట్టికి సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు కొత్త రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమంలో ఉమ్మినేని రమేష్ తమ్మారపు బ్రహ్మం జట్టెం పుల్లయ్య రాము వీరబాబు మనోజ్ కుమార్ వెంకయ్య ప్రకాశం తదితరులు గ్రామస్తులు లబ్ధిదారులు పాల్గొన్నారు.




## ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం ఒక ఆత్మీయ పలకరింపు

(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ): నల్గొండ జిల్లా చండూరు మండలం కొండాపురం గ్రామ నిరుపేద కుటుంబానికి చెందిన దుబ్బాక వెంకన్న మూడు సంవత్సరాల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయాల పాలై వెన్నుముక విరిగి మంచానికి పరిమితమయ్యాడు. అదే గ్రామానికి చెందిన కామ్రేడ్ బరిగల వెంకటయ్య స్మారక స్థూపానికి ఆవిష్కరణ కార్యక్రమానికి వెళ్లి ఎమ్మెల్సీ నెల్లి కంటి సత్యం విషయం తెలుసుకొని ఇంటికి వెళ్లి అతని పరామర్శించి ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం ఇంతవరకు పెన్షన్ మంజూరు చేయలేదని వారి కుటుంబ సభ్యులు తెలియపరిచారు. వెంకన్న మంచానికి పరిమితం కావడంతో ఇల్లు గడవక ఇబ్బంది అవుతుందని ఉన్న ఎకరం భూమి అమ్మి వెంకన్న వైద్య ఖర్చులకు పెట్టామని కుటుంబ సభ్యులు తెలిపారు. వెంటనే వెంకన్న విషయంపై ఎమ్మెల్యేతో,జిల్లా ఉన్నంత అధికారులతో మాట్లాడుతానని కుటుంబానికి అండగా ఉంటానని ప్రభుత్వం నుండి అంత వలసినవన్నీ నేను చూసుకుంటానని మీకు ఏ ఆపద వచ్చిన వెంటనే నాకు తెలియపరచాలని ఎమ్మెల్సీ నెల్లి కంటి సత్యం తెలిపారు.

## నైతిక అర్హత బిఆర్ఎస్ నాయకులకు లేదు.

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)పార్టీ ఫిరాయింపులను పరాకాష్టకు తీసుకుపోయిందే కేసీయార్ కదా అని రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ



చైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రములో విలేఖరులకు అందజేసిన పత్రికా ప్రకటనలో మాట్లాడుతూ. వైస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా వుండగా టిఆర్ఎస్ అధినేత కెసిఅర్ ఒంటెద్దు పోకడలను నచ్చని శాసనసభ్యులు టిఆర్ఎస్ పార్టీ నుండి నాడు కాంగ్రెస్ పార్టీ లో చేరితే కెసిఅర్ ఏమన్నాడు. రాజశేఖరరెడ్డి శాసనసభ్యులను సంతలో పశువులను కొన్నట్లుగా కొంటున్నాడు అన్న కేసిఅర్తాను అధికారం లోకి వచ్చాకతెలుగుదేశం, కాంగ్రెస్, వైఎస్ఆర్ కాంగ్రెస్ ఎస్,పి నుండే కాకుండా సిద్దాంతాలకు మారుపేరుగా చెప్పుకొనే కమ్యూనిస్టు పార్టీలనూ కూడ వదల్లేదు%ొా% అసలు బీఆర్ఎస్ తప్ప మరో పార్టీయే ఉండకూడదనే అప్రజాస్వామిక, నియంత పోకడలతో కదా నానా ప్రయత్నాలు, ప్రలోభాలు%ొా% చివరకు సైద్ధాంతిక నిబద్దత అని పదే పదే చెప్పుకునే పార్టీల సభ్యులను కూడా పొల్యూట్ చేసి, పార్టీ మార్పించి, లేదా కోవర్టులుగా మార్చుకునిఎన్ని, ఎన్నని, ఎన్నెన్నని ప్రలోబాలు,కుట్రలు,కుంతంత్రాలు చేసారు. 2014 లో కాంగ్రెస్ తరుపున 21 మంది ఎమ్యెల్యేలు అందులో ఏడుగురిని టిఆర్ఎస్ లో చేర్చుకున్నారు. తెలుగుదేశం పార్టీ నుండి 15 మంది ఎమ్యెల్యేలు గెలిస్తే అందులో 12 మందిని టిఆర్ఎస్ లో చేర్చుకున్నారు, వైసిపి నుంచి ముగ్గురు ఎమ్మెల్యేలను ఒక ఎంపిని టిఆర్ఎస్ లో చేర్చుకున్నారు. బిఎస్పి నుంచి ఇద్దరు ఎమ్మెల్యేలు గెలిస్తే వారిని చేర్చుకున్నారు. ఎంపిల విషయానికి వస్తే కాంగ్రెస్ నుంచి నల్గొండ నుండి ఎంపిగా గెలిచిన గుత్తా సుంఖేందర్ రెడ్డిని, టిడిపి నుండి చామకూరా మల్లారెడ్డి ని టిఆర్ఎస్ లో చేర్చుకున్నారు.2014 నుంచి 2023 వరకు కాంగ్రెస్ ఎమ్యెల్సీలను బిఆర్ఎస్ లో చేర్చుకుని మండలినలో కాంగ్రెస్ లేకుండా చేసింది బిఆర్ఎస్ పార్టీ.2018 లో ప్రజలు బిఅర్ఎస్ కి 88 సీట్లతో మంచి మెజారిటీ ఇచ్చినా కెసిఅర్ పిరాయింపులు చేపట్టారు. కాంగ్రెస్ పార్టీ నుంచి 19 మంది గెలిస్తే 12 మందిని టిఅర్ఎస్ లో చేర్చుకున్నారు. తెలుగుదేశం నుండి ఇద్దరు గెలిస్తే వారిద్దరినీ బిఅర్ఎస్ లో చేర్చుకున్నారు. ఇంత అప్రజాస్వామ్యకంగా వ్యవరించి నేడు నీతులు మాట్లాడుతూ ఉప ఎన్నికలకూ సిద్దిం కావాలంటూ నిసిగ్గుగా ప్రజలను మభ్యపెట్టాలని చూస్తూన్నారు.అని పాండురంగా రెడ్డి అన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
ఆదివారం 03 ఆగస్టు 2025



## పుస్తె మట్టెలు అందజేసిన పబ్బ మహేష్ గుప్తా.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, ఆగస్టు 02:మెదక్ జిల్లా. శివంపేట మండలం,చండి గ్రామానికి చెందిన మియ్యడి నర్సింలు కూతురు మానస వివాహానికి ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్త వారి సొంత నిధుల నుండి పుస్తె మట్టెలు ఆ కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో శివంపేట తాజా మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్,చండి గ్రామ కమిటీ అధ్యక్షుడు ముత్యం రెడ్డి, రామస్వామి గౌడ్, సురేష్,శివంపేట వార్డ్ సభ్యులు కొవ్వూరి వెంకటేష్,వంజరి కొండల్, బాసంపల్లి పోచగౌడ్,పంబల సంతోష్ బిఆర్ఎస్ నాయకులు బాసంపల్లి రామాగౌడ్, పిఎంజి యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## మండల మాజీ కోఆప్షన్ మెంబర్ ను పరామర్శించిన ఎమ్మెల్యే.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, ఆగస్టు 02: మెదక్ జిల్లా. శివంపేట మండలం, దొంతి గ్రామానికి చెందిన, మండల బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మండల మాజీ కోఆప్షన్ మెంబర్ ఎండి.లాయక్ ఇటీవల గుండె సంబంధిత ఆపరేషన్ చేయించుకున్న విషయం తెలుసుకున్న నర్సాపూర్ శాసనసభ్యురాలు సునీత లక్ష్మారెడ్డి, దొంతిలోని లాయక్ స్వగృహానికి విచ్చేసి పరామర్శించడం జరిగింది. అండగా నేనుంటానంటూ లాయక్ కుటుంబానికి భరోసా కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు, గూడూరు యాదగౌడ్, మర్రి మహేందర్ రెడ్డి, ఏనుగు అశోక్ రెడ్డి, బాబురావు, శ్రీశైలం యాదవ్, నర్సాపూర్ మున్సిపల్ వైస్ ఛైర్మన్ నయమోదిన్, హరి ప్రసాద్, నల్ల రాములు, కోదాస్ స్వామి, బిక్షపతి, శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## టైం పాఠశాలలో స్కూల్ కౌన్సిల్ ఎలక్షన్స్



నల్గొండ జిల్లా ప్రతినిధి: షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: ఆగస్టు:02నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం స్థానిక హాలియా మున్సిపాలిటీ లోని టైం పాఠశాలలో స్కూల్ కౌన్సిల్ ఎలక్షన్స్ జరపడం జరిగింది,ఎలక్షన్స్ లో హెడ్ బాయ్ ,హెడ్ గర్ల్,డిప్యూటీ హెడ్ బాయ్,డిప్యూటీ హెడ్ గర్ల్ విభాగాలలో ఎలక్షన్స్ జరిగినవి. విద్యార్థుల కు ఓటింగ్ విధానం పై అవగాహన ప్రభుత్వం ఏర్పడే విధి విధానాలు విద్యార్థులకు ఇప్పటినుండే అవగాహన వచ్చేలా ఈ ఎలక్షన్స్ నిర్వహించడం జరిగింది,ఈ కార్యక్రమం లో ప్రధాన ఎన్నికల అధికారులుగా పాఠశాల డైరెక్టర్ మంద నరేందర్ రెడ్డి ,ఎలక్షన్ కమిషనర్ గా పాఠశాల ప్రిన్సిపల్ వర్ష,రిటర్నింగ్ అధికారిగా ఊర విజయ్ కుమార్, జిల్లా ఎన్నికల అధికారిగా వర్కాల శ్రీధర్ రెడ్డి,ప్రిసైడింగ్ అధికారిగా పి రమేష్ రెడ్డి,ఎలక్షన్ అబ్జర్వర్లు గా ,ఎల్ సైదులు, జి.శ్రీ వాణి, టీ.కార్తీక్ ,జి. భార్గవి,షేక్ ఆస్మా తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.




## గ్రీన్ గ్రోవ్ పాఠశాలలో ఫ్రెండ్షిప్ డే వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్చౌటుప్పల్ పట్టణం లో గల గ్రీన్ గో పాఠశాలలో శనివారం రోజున స్నేహితుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ప్రపంచవ్యాప్తంగా ఆగస్టు నెలలో మొదటి ఆదివారం రోజున నిర్వహించే" ప్రపంచ స్నేహితుల దినోత్సవాన్ని" విద్యార్థిని విద్యార్థులు నిర్వహించారు, ఈ సందర్భంగా వారు స్వతహాగా తయారుచేసిన ఫ్రెండ్షిప్ బ్యాండ్ స్నేహ బంధానికి గుర్తుగా ఒకరికొకరు కట్టుకొని తమ స్నేహం చిరకాలం వర్ధిల్లాలని ఆకాంక్షిస్తూ అభినందనలు తెలుపుకున్నారు విద్యార్థులు స్నేహానికి సంబంధించిన పాటలను పాడి నృత్యాలు ప్రదర్శించారు, స్నేహం యొక్క గొప్పతనం గురించి చక్కగా ఉపన్యసించారు, ఈ సందర్భంగా పాఠశాల చైర్పర్సన్ శ్రీమతి బండి వీణ అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మనిషి జీవితంలో అత్యున్నతమైన బంధం స్నేహబంధమేనని స్నేహానికి కుల, జాతి, మత, వర్ణ భేదాలు, ధనికా పేద, ఆడ మగ బేధాభిప్రాయాలు లేనటువంటి కల్మషము లేని మనుషుల మనస్సుల కలయికని తెలియజేశారు , అదేవిధంగా ప్రపంచమంతా వసుదైక కుటుంబంగా స్నేహంగా కలిసిమెలిసి ఉండాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ ఎస్ లక్ష్మి గారు ఉపాధ్యాయులు విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.




## ఫిర్యాదులు ఇచ్చినా చర్యలు ఏవి

ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల జిల్లావ్యాప్తంగా ఎలాంటి అనుమతులు లేకుండా ఇష్టం వచ్చినట్లు ప్రైవేట్ హాస్టల్స్ పెట్టి విద్యార్థుల నుండి వేల రూపాయలు హాస్టల్స్ ఫీజులు తీసుకుంటూ ప్రవేట్ హాస్టల్స్ యాజమాన్యాలు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. అనుమతి లేని హాస్టల్లో పెట్టడం వల్ల విద్యార్థులకు ఏదైనా ప్రమాదం జరిగితే సంబంధిత అధికారులు పట్టించుకునే పరిస్థితి లేదు ఇకనైనా అధికారులు తక్షణమే అనుమతి లేని ప్రైవేట్ హాస్టల్స్ పై సంబంధిత మున్సిపల్ అధికారులు కలెక్టర్ స్పందించి అనుమతి లేని ప్రైవేట్ హాస్టలను సీజ్ చేయాలని చేయాలని పి డి ఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.శ్రీకాంత్ డిమాండ్ చేసినారు

## ధ్యాన మనోప్రస్థానం ప్రచార కార్యదీక్ష

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా



మహేశ్వరం నియోజకవర్గంలో కందుకూరు మండల కేంద్రంలోని గుమ్మడవెల్లి గ్రామం పరిధిలోని గుమ్మడవెల్లి తండాలోఆధ్యాత్మిక విశ్వ గురువు, సైంటిఫిక్ సైంట్ శ్రీ శ్రీ శ్రీ గురువిశ్వస్ఫూర్తి వారిదివ్య ఆశీస్సులతో 01 ఆగష్టు, శుక్ర వారం సాయంత్రం గుమ్మడవెల్లి తాండా నందు శ్రీ మోతీలాల్ సహకారంతో, సైన్స్ యూనివర్స్, ధ్యానమనోప్రస్థానమ్, బండ్లగూడజాగీర్, ఆధ్వర్యంలో "ధ్యానమనోప్రస్థాన ప్రచార కార్యదీక్ష" నిర్వహించడం జరిగింది. సుమారు 80 మంది తాండా ప్రజలకు ప్రస్థాన ధ్యాన విధానాన్ని నేర్పించారు. కార్యక్రమము అనంతరం భక్తులు ప్రసాదములు స్వీకరించి గురువిశ్వస్ఫూర్తి దివ్య ఆశీస్సులు పొందినారు.

## పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్ బకాయిలను విడుదల చేయాలి



ప్రజా గొంతుక న్యూస్ /చౌటుప్పల్ మాతృ శ్రీ డిగ్రీ కళాశాలలో ఎస్ఎఫ్ఐ గర్ల్స్ బాయ్స్ నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది ఆ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి తిగుళ్ళ శ్రీనివాస్ మాట్లాడుతూ భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ మాతృశ్రీ డిగ్రీ కళాశాలలో గర్ల్స్ అండ్ బాయ్స్ నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది అధ్యక్ష కార్యదర్శులుగా నూనె మానస,పోలోజు రేణుక, సురివి అరవింద్,బండారి సందీప్ ఎన్నికయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని ఇప్పటికే విద్యా సంవత్సరం ప్రారంభమై సమస్యలు పట్టించుకోలేకపోవడం సిగ్గుచేటు కరమని అన్నారు తెలంగాణ రాష్ట్రానికి ప్రతి శాఖ మంత్రిని నియమిచ్చిన ప్రభుత్వం విద్యాశాఖకు మంత్రి లేక పోవడాన్ని ఏ విధంగా చూడవచ్చు స్వయంగా ముఖ్యమంత్రి వద్దనే విద్యాశాఖ ఉంచుకొని విద్యార్థుల సమస్యలు పట్టించుకోకుండా కేవలం వారి యొక్క సొంత ప్రయోజనాలకు మాత్రమే పరిమితం అవుతూ ఉన్నారు. ఇప్పటికీ విద్యాశాఖ పైన ఉన్నతాధికారులతో సమీక్ష చేయలేని పరిస్థితి తెలంగాణ రాష్ట్రంలో ఉందని వారు అన్నారు, పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ని రాష్ట్రప్రభుత్వం విడుదల చేయని ఎడల మండల వ్యాప్తంగా పెద్ద ఎత్తున విద్యార్థులను సమీకరించి హైవేని ముట్టడిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల ఉపాధ్యక్షులు ఇరిగి వరుణ్ తేజ్ మండల కమిటీ సభ్యులు మల్లేష్ వేణు మచ్చేందర్ సాయి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద యువకుడి ప్రాణాలు కాపాడిన రాజగోపాల్ రెడ్డి



ప్రజా గొంతుక న్యూస్ /చౌటుప్పల్ మునుగోడు నియోజకవర్గం చండూరు మండలం తుమ్మలపల్లి గ్రామానికి చెందిన జేరిపోతుల రమేష్ గౌడ్ కి హృదయ స్పందన తక్కువ ఉండటంతో అత్యవసరంగా పేస్ మేకర్ అమర్చాల్సిన అవసరం పడింది. చేతిలో చిల్లిగవ్వ లేకపోవడంతో ప్రాణాలు ఎలా కాపాడుకోవాలా అని ఆలోచిస్తుండగా గ్రామానికి చెందిన వ్యక్తులు రమేష్ పరిస్థితి ని రాజ్ గోపాల్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. విషయాన్ని తెలుసుకున్న రాజ గోపాల్ రెడ్డి ఆసుపత్రికి అయ్యే లక్ష రూపాయలు అందజేసి ఆ నిరుపేద కుటుంబాన్ని నిలబెట్టారు.రాజ గోపాల్ రెడ్డి ఆపదలో సహాయం చేసి ప్రాణం నిలబెట్టడంతో ఆ నిరుపేద కుటుంబం చేతులెత్తి నమస్కరిస్తు జీవితాంతం రుణపడి ఉంటామంటున్నారు.

## రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుని కలిసిన బండారి గంగాధర్.



శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, ఆగస్టు 02:మెదక్ జిల్లా. అందోల్ నియోజకవర్గం జనహిత పాదయాత్రలో భాగంగా టిపిసిసి తెలంగాణ రాష్ట్ర ప్రెసిడెంట్ బొమ్మ మహేష్ గౌడ్ గారిని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రముఖ సంఘ సేవకులు బండారి గంగాధర్.మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, నర్సాపూర్ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి, శివంపేట మండల పార్టీ అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డి డిక్లరేషన్ తో బీసీలను మోసం చేసిన కాంగ్రెస్



ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం సరూర్ నగర్.. కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున.. బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు.. హైదరాబాద్ పట్టణంలోని ఇందిరాపార్క్ వద్ద బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరుతూ బిజెపి రాష్ట్ర ఓబీసీ రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్ గౌడ్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడమైనది. ఈ సందర్భంగా అందరూ కూడా ముక్త కంఠంతో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని ఆకుల శ్రీవాణి డిమాండ్ చేశారు. అదేవిధంగా ముస్లింలకు 10 శాతం రిజర్వేషన్లను తొలగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయడం జరిగింది

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా బిఆర్ఎస్ సత్తా చాటాలి





ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్ శనివారం బిఆర్ఎస్ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ తన నివాసంలో చెన్నూరు నియోజకవర్గ కార్యకర్తల సమావేశం నిర్వహించినారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల్లో బి ఆర్ఎస్ సత్తా చాటాలి నియోజకవర్గంలో అన్ని వార్డులలో గెలుపు జెండా ఎగురవేయాలని 20 నెలల పాలనలో కాంగ్రెస్ పార్టీ పైన ప్రజలు విశ్వాసం కోల్పోయారని కాంగ్రెస్ పార్టీ పైన ప్రజలలో తీవ్ర వ్యతిరేకత ఉందని ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు నిలదీయాలని రానున్న రోజులలో ప్రభుత్వం బిఆర్ఎస్ పార్టీదేనని దిశా నిర్దేశం చేసినారు ఎప్పుడు ఎన్నికలు వచ్చినా కార్యకర్తలు నాయకులు సిద్ధంగా ఉండాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు

# విగ్రహా ఆవిష్కరణకు గౌడ కులస్తులు సహకరించాలి



ప్రజాగొంతుక న్యూస్ గుర్రంపోడుబహుజన వీరుడు,గౌండ్ల కులస్తుల ఆరాధ్య దైవం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణకు గుర్రంపోడు మండలంలోని గౌడ కులస్తులందరూ తమవంతు సహాయ సహకారాలు అందించి విగ్రహా ఆవిష్కరణను విజయవంతం చేయాలని గుర్రంపోడు మండల గౌడ సంఘం అధ్యక్షుడు ఐతగోని వెంకటేశం గౌడ్ అన్నారు.శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ..ఆగస్టు 18 వ తేదీన విగ్రహావిష్కరణ చేపడతామని ఈ కార్యక్రమానికి మండలంలోని ప్రజా ప్రతినిధులు,గౌండ్ల కులస్తులు కుల మతాలకతీతంగా ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.





## వీధి పండ్ల కూరగాయల వ్యాపారులకు

# శాశ్వత పరిష్కారం చూపాలి

ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్ గారి ఆధ్వర్యంలో మున్సిపల్ అధికారులకు మెమోరండం ఇవ్వడం జరిగింది ఎన్నో సంవత్సరాలుగా రోడ్డుపైన వీధి వ్యాపారం చేస్తున్న పండ్ల మరియు కూరగాయల దుకాణాలకు శాశ్వతమైన పరిష్కారం చూపించాలని అట్టి షాపులను కోర్టు ప్రహరీ గోడను ఒక పది ఫీట్లు సెట్ బ్యాక్ జరిపి ఇవ్వడము లేదా నిరుపయోగంగా ఉన్న అగ్రికల్చర్ గోదాముల దగ్గరికి మార్చడమైన లేదా ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ముందు ఉన్న పహరి గోడను సెట్ బ్యాక్ చేసి ఇవ్వడం లేదా బస్టాండ్ ఆవరణలో నిరుపయోగంగా స్థలాన్ని పండ్ల షాపుల వారికి కేటాయించి వారి జీవన ఆధారం కోల్పోకుండా శాశ్వత పరిష్కారం చూపవలసిందిగా, మరియు కూరగాయల వ్యాపారనికి సంబంధించిన వీధి వ్యాపారుల అందర్నీ కూడా ఒక దగ్గరికి తీసుకువచ్చి అంగడిలో ఏర్పాటు చేసినటువంటి బిల్లింగ్ లో వారికి స్థలం కేటాయించి వీధి వ్యాపారులను రోడ్డు మీద పడకుండా చూడాలని కోరడం జరిగింది ,ఈ కార్యక్రమంలో బిజెపి నియోజకవర్గ నాయకులు జూలూరి మనీష్ గౌడ్, యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్ సీనియర్ నాయకులు ఠాకూర్ శివంజన్ సింగ్, నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షులు కాసుల నాగేంద్రబాబు, ఠాకూర్ విజయ్ సింగ్, కందగట్ల నాగరాజు, కార్యదర్శి చేను నరేష్, మాస్ శివ, కోశాధికారి నిశాంత్ యువమోర్చా జిల్లా కార్యదర్శి చిలువేరు అన్వేష్ మరియు బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు

# 5న మంత్రి శ్రీధర్ బాబు చేతుల మీదుగా రేషన్ కార్డుల పంపిణీ



ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలో కొత్త రేషన్ కార్డులను ఈనెల 5న ఉదయం 10 గంటలకు రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పంపిణీ చేస్తారని కాంగ్రెస్ నేత, నియోజకవర్గం ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ... గత 10 ఏళ్లల్లో బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదన్నారు. పుట్టిన పిల్లల పేర్లు సైతం నమోదు చేసేందుకు గత గులాబీ ప్రభుత్వం వెనకాడిందన్నారు. ఆడపిల్లలు పుట్టినింటి నుంచి మెట్టినింటికి వెళ్లినా రేషన్ కార్డులు అప్ డేట్ చేయకపోవటం వల్ల ఉచిత బియ్యం అందక పేదలు ఇబ్బందులు పడ్డారని కిచ్చెన్న గుర్తు చేశారు.బాలాపూర్ మండలానికి 8వేల 547, కందుకూర్ 63, మహేశ్వరం మండలానికి 3 వేల 309 కొత్త రేషన్ కార్డులు మంజూరు అయ్యాయి. ఆర్కేపురం, సరూర్ నగర్ డివిజన్లు మినహా దాదాపు 12 వేల కొత్త కార్డులు మంజూరు అయ్యాయి.అలాగే అత్తారింటికి వచ్చిన మహిళలు, పుట్టిన పిల్లల పేర్ల నమోదు, అప్ డేట్ అయిన రేషన్ కార్డుల మొత్తం బాలాపూర్ మండలంలో 1353, కందుకూర్ లో 114, మహేశ్వరం మండలంలో 297 మంది పాత రేషన్ కార్డులు ఉన్నాయి.మంత్రి శ్రీధర్ బాబు పంపిణీ చేసిన తర్వాత ఇందిరమ్మ కమిటీ సభ్యులు... రేషన్ కార్డుల లబ్దిదారుల ఇంటికి వెళ్లి అందజేయాలని కేఎల్ఆర్ సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ పథకాలు, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, సన్నబియ్యం, ఉచిత విద్యుత్ సహా ఉచిత బస్సు ప్రయాణాన్ని వాడవాడానా ప్రజలకు అవగాహన కల్పించాలని కిచ్చెన్నగారు కోరారు. రేషన్ కార్డు లబ్ధిదారులందరినీ మంత్రి శ్రీధర్ బాబు సభకు తీసుకురావాలని ఇందిరమ్మ కమిటీలు, కాంగ్రెస్ నేతలకు సూచించారు.అర్హులైన వారికి కొత్త రేషన్ కార్డులు రాకపోతే... అప్ డేట్ కాకున్నా... తమ దృష్టికి తీసుకురావాలన్నారు.కొత్త రేషన్ కార్డులు, సన్నబియ్యం పంపిణీ నిరంతర ప్రక్రియ రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తుందని కేఎల్ఆర్ తెలిపారు.

# సెప్టెంబర్ 1 విద్రోహ దినంలో ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు పాల్గొనాలి



గండీడ్ ఆగస్టు 2ప్రజా గొంతుక న్యూస్మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండల శాఖ ఆధ్వర్యంలో పి ఆర్ టి యు -2025 సభ్యత్వం నమోదు లో భాగంగా పి ఆర్ టి యు టీఎస్ జిల్లా శాఖ అధ్యక్షులు మదన్మోహన్ యాదవ్ పాల్గొని జెడ్ పి హెచ్ ఎస్ బాయ్స్ గర్ల్స్ వెన్నచేడ్ , సి పి ఎస్ వెన్నచేడ్, మోడల్ స్కూల్, సి పి ఎస్ కప్లాపూర్, జెడ్ పి హెచ్ ఎస్ సల్కర్ పేట్, సి పి ఎస్ సల్కర్ పేట్, కె జి బి వి గండీడ్, జెడ్ పి హెచ్ ఎస్ బాయ్స్ గండీడ్ పాఠశాలల సభ్యత్వంలో పాల్గొని మాట్లాడుతూసిపిఎస్ అంతం పి ఆర్ టి యు టిఎస్ పంతం అని తెలియజేస్తూ సెప్టెంబర్ 1న జరిగే సిపిఎస్ విద్రోహ దినంలో భాగంగా ఇందిరా పార్క్ వద్ద జరిగే ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు హాజరై మేనిఫెస్టో లో ప్రభుత్వం ప్రకటించిన విధంగా పాత పెన్షన్ సాధించే వరకు పోరాటం చేస్తామని తెలియజేశారు.మోడల్ స్కూల్స్, కె జి బి వీ సమస్యలను త్వరలో పరిష్కరిస్తామని తెలియజేశారుపెండింగ్ లో ఉన్న జి పి ఎఫ్ సంబంధించిన బిల్లులన్నీ జులై నెల చివరిలోపు చెల్లిస్తామని మాట ఇచ్చిన ప్రకారం కొన్ని బిల్లులను పూర్తి చేయడం జరిగింది, మరికొన్ని బిల్లులను ఆగస్టు 15వ తేదీ లోపు పూర్తిచేస్తాం అని తెలియజేశారు, టి ఎస్ జి ఎల్ ఐ ఫైనల్ పేమెంటు,లోన్స్ చెల్లించుటలో త్వరలో సంఘం ప్రాతినిధ్యం వహిస్తుంది అని తెలియజేశారు.సప్లమెంటరీ బిల్సు ఈ నెలాఖరులోపు ప్రభుత్వం చెల్లించాలని చెల్లించకపోతే ఉద్యమ కార్యచరణ ప్రకటిస్తామని తెలియజేశారు.హెల్త్ కార్డ్స్ ఈ నెలాఖరులోపు ఇప్పించే బాధ్యతను సంఘం తీసుకుంటుందని తెలియజేశారుసమగ్ర కుటుంబ సర్వేలో పాల్గొన్న ఉపాధ్యాయుల గౌరవ వేతనాన్ని ఇప్పించటానికి ఇప్పటికే సంఘ పరంగా ప్రాతినిధ్యం చేశామని తెలియజేశారుఉపాధ్యాయులకు పదోన్నతుల షెడ్యూల్ ఇప్పించుటలో సంఘ%శీపాత్ర వహించిందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో.జిల్లా అధ్యక్షులు మదన్మోహన్ యాదవ్, మండలం అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కృష్ణయ్య, గౌరవ అధ్యక్షులు రాజేందర్ రెడ్డి,స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లికార్జున్, రాష్ట్ర బాధ్యులు,వి జనార్దన్, వై వి రావు,చెన్నయ్య , జిల్లా బాధ్యులు కొండయ్య ,సాయన్న , కుర్మయ్య,మండల అసోసియేట్ అధ్యక్షులు,కొండయ్య, బాలయ్య,లక్ష్మయ్య, మహమ్మదా బాద్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు ప్రాథమిక సభ్యులు పాల్గొనడం జరిగింది

# స్థానిక సంస్థల ఎన్నికల గెలుపే లక్ష్యంగా పనిచేయాలి



ప్రజా గొంతుక న్యూస్ దుగ్గొండి రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రతి కాంగ్రెస్ కార్యకర్త పనిచేయాలని నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు.దుగ్గొండి మండలం గుడ్డెలుగుల పల్లి గ్రామంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు చుక్క రమేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ గ్రామ ముఖ్య కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు.మండల పార్టీ ఆధ్వర్యంలో గుడ్డేలుగుపల్లి గ్రామంలో స్థానిక ఎన్నికలకు ముందస్తు ప్రణాళికలు తయారులో భాగంగా సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు.గుడ్డెలుగులపల్లి గ్రామంలో స్థానిక సంస్థల్లో ఎన్నికలో అధిక మెజార్టీ ఇవ్వాలని,కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కార్యకర్తలందరూ కష్టపడుతూ,అహర్నిశలు కృషి చేయాలన్నారు.గుడ్డెలుగు పల్లి గ్రామంలో 16 ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యని,ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకువెళ్లాలన్నారు.ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్తని పార్టీ కంటికి రెప్పలా కాపాడుకుంటుందని తెలిపిన ఆయన,గత పది సంవత్సరాల బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో సంక్షేమం,అభివృద్ధిని తుంగలో తొక్కి అప్పుల పాలు చేసి రాష్ట్రాన్ని అధోగతి చేసిందన్నారు.బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఏ నాయకుడు కూడా ప్రజలను పట్టించుకోలేదని ఇప్పుడు ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు బిఆర్ఎస్ నాయకులు కుట్రలు పన్నుతున్నారని అన్నారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ప్రజల్లో వస్తున్నా ఆదరణ చూసి బిఆర్ఎస్ నాయకులు ఓర్వలేక లేకపోతున్నారని,ఎమ్మెల్యే దొంతి మాదవ రెడ్డి గారి చొరవతో అధిక నిధులు తీసుకొస్తామన్నారు.గ్రామంలో సిసి రోడ్లు,మహిళా సంఘం బిల్డింగ్ ల పనులు కూడా త్వరలో ప్రారంభిస్తామన్నారు.అనంతరం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చుక్క రమేష్ మాట్లాడుతూ మండల ప్రజలకి కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని, ప్రజా ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి గారి చొరవతో ప్రతి లబ్దిదారుడికి అందేలా చూస్తానని, నిరుపేదల అభివృద్ధిలోకాంగ్రెస్ పార్టీ ఎప్పుడు ముందుంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రసిడెంట్ ఓలిగే నర్సింగరావు గ్రామ క్లస్టర్ ఇంచార్జ్ బొల్లాపెల్లి రాము క్లస్టర్ ఇంచార్జ్ మట్టరాజు మండల కార్యదర్శి అమ్మ రోహిత్ ప్రచార కార్యదర్శి కూరతోట సురేష్ కోశాధికారి జంగిలి రవి గ్రామ పార్టీ అధ్యక్షులు జంగిలి నాగేష్ మండల యూత్ నాయకులు తోరూరి రవి గుండకారి సునీల్ కొలుగూరి సుమంత్ గ్రామ నాయకులు రమేష్ నరసయ్య సీనియర్ నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# పొద్దుటూరు గ్రామానికి ఆర్టీసీ బస్సులు నడపాలి..



వలిగొండ ఆగస్టు 2 ప్రజా గొంతుక ప్రతినిధి.వలిగొండ మండలంలోని పొద్దుటూరు ఏదుల్లగూడెం గ్రామాలకు చెందిన ప్రజల మరియు విద్యార్థుల సౌకర్యార్థం ఆర్టీసీ బస్సు సౌకర్యాన్ని వెంటనే కల్పించాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి డిమాండ్ చేశారు శనివారం నాడు.భువనగిరి నల్గొండ రహదారి ఏదుళ్ళగూడెం స్టేజి వద్ద నిర్వహించిన రాస్తారోకో సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ అధికారులకు పొద్దుటూరు ఏదుల్లగూడెం గ్రామాలకు బస్సు సౌకర్యాలని కల్పించాలని అనేకసార్లు విజ్ఞప్తులు చేసిన ఏమాత్రం పట్టించుకోవడంలేదని దీనిపై స్థానిక ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డికి. కూడా ప్రజలు విజ్ఞప్తి చేసిన నేటికీ బస్సు సౌకర్యం కల్పించలేదని ఆయన అన్నారు వృద్ధులు విద్యార్థుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని వెంటనే బస్సు నడపాలని అధికారులు కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు దుబ్బ లింగం, మండల నాయకులు భూమి బాల శంకర్, నాయకులు బత్తుల నరసింహ,పెద్ద బోయిన భీమరాజు, తాళ్ల రవి, గడ్డం సుదర్శన్,గ్రామస్తులు దుబ్బ సాయి, పెద్ద బోయిన రాము, దుబ్బ బాలస్వామి, జీలకపల్లి దుర్గయ్య, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు...



(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ): నల్గొండ జిల్లా మర్రిగూడ మండలం తమ్మడపల్లి అంగన్వాడి కేంద్రంలో శనివారం ఐసిడిఎస్ సూపర్వైజర్ యశోద,తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ యశోద మాట్లాడుతూ, తల్లిపాలే అమృతంతో సమానమని , శిశువులకు రోగ నిరోధక శక్తిని పెంచుతాయని తెలిపారు. బిడ్డ పుట్టిన గంటలోపు తల్లి మురిపాలు ఇవ్వడం వల్ల వ్యాధులు రాకుండా ఉంటాయని ఐసిడిఎస్ సూపర్వైజర్ యశోద, అంగన్వాడీ టీచర్, ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు బాలింతలకు అవగాహన కల్పించారు. సంపూర్ణ ఆరోగ్యానికి తల్లిపాలు తప్పనిసరిగా పట్టించాలని తల్లిదండ్రులకు తెలిపారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
ఆదివారం 03 ఆగస్టు 2025

## కొత్త రేషన్ కార్డులు పంపిణీ

### కార్యక్రమంలో మంత్రి వివేక్ వెంకటస్వామి.



ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్ సోమవారం కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి పట్టణంలోని కాకతీయ కాలనీలో కలెక్టర్ కుమార్ దీపక్ డిసిపి భాస్కర్ మున్సిపల్ కమిషనర్ జి రాజు తో కలిసి ఇటీవల మంజూరైన కుటుంబాలకి కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేసినారు అనంతరం మాట్లాడుతూ గత ప్రభుత్వంలో పదేండ్లుగా డబుల్ బెడ్రూం ఇండ్ల కోసం ఎదురుచూసాం. కానీ కాంగ్రెస్ ప్రజాపాలనలో అర్హులైన ప్రతి పేద వానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నాం.రానున్న మూడెండ్లలో రాష్ట్ర వ్యాప్తంగా 17లక్షల మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తుంది.అని ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించి విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెడుతూ నాణ్యమైన విద్యను అందిస్తున్నాము. అని కాళేశ్వరం ప్రాజెక్టు కు పెట్టిన నిధులను డబుల్ బెడ్ రూమ్ లకు పెడితే ప్రతి ఒక్కనిరుపేద కి సొంతింటి కల సహకారం అయ్యేది. డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇస్తామని కేసీఆర్ మోసం చేసిండు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక విద్యా వైద్యనీకీ పెద్దపీట వేస్తుంది.సన్న బియ్యం పథకంతో రాష్ట్ర ప్రజలందరూ సంతోషం గా ఉన్నారు. అప్పుల రాష్ట్రం గా మార్చిన కూడా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాం చెన్నూరు లో 500 కోట్ల రూపాయల తో అభివృద్ధి పనులు నడుస్తున్నాయి.గ్రామాల్లో ముఖ్యంగా డ్రైనేజ్,సీసీ రోడ్ల పై ప్రత్యేకంగా ఫోకస్ చేస్తున్నాం. అని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు లబ్ధిదారులు పాల్గొన్నారు

## నీతి నిజాయితీలతో వార్తలు రాస్తున్న జర్నలిస్టులపై కేసులు పెట్టడం అవివేకం.




ప్రజా గొంతుక న్యూస్ దుగ్గొండి దళితుడైనంతమాత్రాన నిజాన్ని నిర్భయంగా రాయకూడదా? రాస్తే శిక్షలు వేస్తారా?ఇదెక్కడి న్యాయం ?ప్రజాస్వామ్యంలో పౌరులకు ఉన్న హక్కులను భంగం కల్పించడంలో ప్రజాప్రతినిధులు ముందుంటే తదుపరి అక్రమాలకు పాల్పడుతున్న అధికారులు ఉంటున్నారని ఇదే నిదర్శనంగా హనుమకొండ జిల్లాలో ఇటీవల సీనియర్ జర్నలిస్ట్ దామెర రాజేందర్ పై మరియు అతని సోదరులపై అయినవోలు పోలీసులు పెట్టిన తప్పుడు కేసులను వెంటనే ఎత్తి వేయకపోతే ప్రజాస్వామ్యం కూని అవుతుందని దుగ్గొండి ఎమ్మార్పీఎఫ్ మండల అధ్యక్షుడు గూడేపు అమరేందర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దామెర రాజేందర్ గతంలో పది సంవత్సరాల నుండి వివిధ పత్రికల్లో పని చేస్తూ తనదైన నైజాంలో వార్తలు రాస్తున్న క్రమంలో కొందరు తనపై కక్ష కట్టి అక్రమ కేసులు పెట్టించాలనే పద్ధతిలో అధికారులకు తప్పుడు సమాచారం ఇవ్వడం జరిగిందని ఈ సమాచారాన్ని అధికారులు పూర్తి విచారణ చేయకుండా తనపై అక్రమ కేసులు పెట్టడం వారి విజ్ఞతకే వదిలి పెడుతున్నామని ఇప్పటికైనా దామెర రాజేందర్ ను వెంటనే బేసరుత్తుగా క్షమాపణ చెప్పి విడుదల చేయాల్సిందిగా ఎమ్మార్పీఎఫ్ దుగ్గొండి మండలాధ్యక్షుడు అమరేందర్ ఒక ప్రకటనలో తెలిపారు.




## రేషన్ కార్డుల పంపిణీ లో రసా బాస

ప్రజా గొంతుక//హత్నూర ఆగస్టు02//హత్నూర లో రేషన్ కార్డుల పంపిణీ రసా బాస గా మారింది.శని వారం మండల కేంద్రం హత్నూర లో జరిగిన రేషన్ కార్డు పంపిణీ కార్యక్రమం రసా బాస గా మారింది. రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి స్తానిక ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై రేషన్ కార్డులు పంపిణీ చేస్తుండగా,కాంగ్రెస్ పార్టీ నాయకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేయడానికి ఫ్లెక్సీ తో హాలులోకి రావడంతో ఇరు వర్గాల మధ్య ఘర్షణ వాతావరణం ఏర్పడి కార్యక్రమం రసా బాస గా మారింది. ఇరువర్గా లు ఎవరికి వారు నినాదాలు చేయడంతో రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో గందర గోళం నెలకొంది. ఫ్లెక్సీ తొలగించే ప్రయత్నంలో ఒకరి పై మరొకరు నినాదాలు చేసుకున్నారు.అంతలోనే పోలీసులు జోక్యం చేసుకొని ఇరు వర్గాల వారిని చెదరగొట్టారు.దీంతో బి ఆర్ ఎస్ నాయకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫ్లెక్సీ చించి వేయడంతో కాంగ్రెస్ నాయకులు బి ఆర్ ఎస్ నాయకులపై హత్నూర పోలీసుస్టేషన్ లో పిర్యాదు చేశారు.




## ఆగస్టు 5వ తేదీ ధర్నాను జయప్రదం చేయండి.

ప్రజాగొంతుక (పాపన్నపేట, ఆగస్టు 2) ఉపాధ్యాయ, పాఠశాల విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 5 న మెదక్ లో తలపెట్టిన ధర్నాను విజయవంతం చేయాలని యూఎస్పిసి నాయకులు కోరారు. ఈ సందర్భంగా వారు కుర్తివాడలో ధర్నా పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్బంగా టీఎస్ యూటీఎఫ్, టి పి టీ ఎఫ్ నాయకులు మాట్లాడుతూ గతంలో ఇచ్చిన హామీ ప్రకారం 5571 పిఎస్ హెచ్ఎం పోస్టులను మంజూరు చేసి.. పదోన్నతులు ద్వారా నింపాలన్నారు. సర్వీస్ రూల్ రూపొందించి రెగ్యులర్ ఎంఈఓ లను నియమించాలని, నూతన పెన్షన్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ విధానం పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. పెండింగ్ లో ఉన్న డిఏ లను, పీ ఆర్ సీ ని వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. జిఓ 317 కారణంగా స్థానికత కోల్పోయిన వారికి న్యాయం చేయాలని, వారిని సొంత జిల్లాలకు పంపాలని. జెడ్పి జిపిఎఫ్, టీఎస్ జిఎల్ఐ, సరెండర్ లీవ్స్ మరియు పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయలకు విరమణ రోజునే రావలసిన అన్ని బకాయిలు చెల్లించాలి అని డిమాండ్ చేశారు.. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు బత్తుల. భూషణం, జిల్లా కార్యదర్శి నాచారం శేఖర్, జిల్లా నాయకులు కె.వి.ఆర్ నాయుడు, మల్లేశం మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## పట్టు సాధించేలా ఉండాలి

ప్రజాగొంతుక (పాపన్నపేట, ఆగస్ట్ 2)కుర్తివాడ ఉన్నత పాఠశాలలో ఉన్నత స్థాయి మాథ్స్ కాంప్లెక్స్ మీటింగ్ శనివారం జరిగింది. టేక్మాల్,పాపన్నపేట గణిత శాస్త్ర ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈసందర్బంగా మెదక్ జిల్లా విద్యాధికారి రాధాకిషన్ విచ్చేసి మాట్లాడారు. ఉపాధ్యాయులుసమయపాలనపాటించాలన్నారు.విద్యార్థులు గణితశాస్త్రం పై పట్టు సాధించేలా బోధన చేయాలని వారికీ ఆదేశించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరావు,ఉపాధ్యాయులు భవాని ప్రసాద్,వెంకటేశం,శివకుమార్, కిషన్,విక్రమ్ గౌడ్,రిసోర్స్ పర్సన్ బాలరాజు,పవన్ సిఆర్పీ దేవయ్య ఉన్నారు.

## ఇందిరా పార్క్ బీజేపీ ధర్నాలో కుత్బుల్లాపూర్ నాయకులు



దుండిగల్ గండిమైసమ్మ ఆగస్టు 02 ( ప్రజా గొంతుక ) దుండిగల్ మున్సిపాలిటీ బీజేపీ ఆధ్వర్యంలో ఇందిరా పార్క్ ధర్నా చౌక్ లో నిర్వహించిన ధర్నాలో పాల్గొన్న మున్సిపల్ బీజేపీ శ్రేణులు తెలంగాణ బీజేపీ బీసీ మోర్చా ఆధ్వర్యంలో నిర్వహించిన బీసీ 42% కోటాలో 10% ముస్లింలను చేర్చడాన్ని వెతిరేకిస్తూ బీజేపీ దర్నా...కేంద్రం లో నరేంద్ర మోడీ సారద్యంలో బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగభద్ధమైన బీసీ కమిషన్ ఏర్పాటు చేస్తే తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం అన్యాయంగా బీసీ కోటాకు గండి కోట్టి ముస్లింలకు పంచడం అన్యాయం అన్నారు. కామారెడ్డి డిక్లరేషన్ లో బీసీ వర్గాలైన ముదిరాజ్,గంగపుత్ర, మున్నూరు కాపు, విశ్వకర్మ,నాయి, రజక,పద్మశాలిలకు ఇచ్చిన హామీలు ఏమయ్యాయని నిలదీసిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు. దీన్ని వెంటనే విరమించుకోక పోతే రేవంత్ సర్కార్ తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో దుండిగల్ మున్సిపల్ బీజేపీ అధ్యక్షులు పీసరి కృష్ణారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి డి విగ్నేశ్వర్ చారి , మున్సిపల్ ప్రధాన కార్యదర్శి తురాయి భాను గౌడ్, సీనియర్ నాయకులు డి ప్రభాకర్ రెడ్డి, యువమోర్చ నాయకులు అతీష్ బాబు, అల్లూరి విష్ణు, గణేష్, అశోక్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సహకారంతో పోచమ్మ బస్తీకి సీసీ రోడ్డు



ప్రజా గొంతుక/శంషాబాద్‌శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని పోచమ్మ బస్తీ కాలనీలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సహకారముతో సీసీ రోడ్డు నిర్మాణం పూర్తయింది. ఎన్నో ఏళ్లుగా దెబ్బతిన్న రహదారి కారణంగా వర్షాకాలంలో నీటిముగ్గులు, వేసవిలో దుమ్ముతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలు ఇప్పుడు ఊరట పొందారు. యువ నాయకుడు తోకల మురళీకృష్ణ సహకారంతో ఈ పనులు పూర్తికావడంతో కాలనీవాసులు సంతోషం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా తోకల మురళీకృష్ణ మాట్లాడుతూ "కాలనీ ప్రజల అవసరాలు తీర్చడం, సౌకర్యాలు కల్పించడం నా ప్రధాన లక్ష్యం. శంషాబాద్ ప్రాంతం అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తాను. ఈ సీసీ రోడ్డు వల్ల ప్రజల ఇబ్బందులు తగ్గుతాయి" అని పేర్కొన్నారు.కాలనీవాసుల కృతజ్ఞతలురాజమోని రవీందర్ గౌడ్ "సంవత్సరాలుగా ఎదురుచూసిన సీసీ రోడ్డు కల నెరవేరింది. వర్షాకాల ఇబ్బందులు ఇక లేవు. మురళీకృష్ణ చేసిన సేవ మరువలేనిది" అన్నారు.దస్తగిరి %–% "ప్రతి సమస్యలో అండగా నిలిచిన మురళీకృష్ణ, ఈ రోడ్డు పనులు పూర్తిచేయడంలో చూపిన చొరవ ప్రశంసనీయం. ఇలాగే అభివృద్ధి కోసం కృషి చేస్తారని మేము విశ్వసిస్తున్నాం" అని తెలిపారు.శేఖర్ %–% "పోచమ్మ బస్తీ ప్రజలు ఎన్నాళ్లుగానో ఎదురుచూసిన సీసీ రోడ్డు ఇప్పుడు అందింది. మురళీకృష్ణ మా కాలనీలో ఎల్లప్పుడూ అభివృద్ధి పనులు కొనసాగించాలని కోరుకుంటున్నాం" అన్నారు.కాలనీ పెద్దలు, మహిళలు, యువతీయువకులు ఏకగ్రీవంగా %–% "మురళీకృష్ణ ప్రజల సమస్యలు విని, వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నారు. ఆయనకు మా మద్దతు ఎల్లప్పుడూ ఉంటుంది" అని తెలిపారు.




## నిరంతర ప్రజా సేవకుడు పబ్బ మహేష్ గుప్తా.

### నిరుపేద కుటుంబానికి గ్యాస్ సిలిండర్ స్టౌవ్ అందజేత.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,ఆగస్టు 02:మెదక్ జిల్లా.శివంపేట మండల కేంద్రంలోని నిరుపేద కుటుంబమైన పెద్దకోళ్ల మైసమ్మ కు ప్రముఖ సంఘ సేవకులు మండల తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త వారి సొంత నిధుల నుండి గ్యాస్ సిలిండర్ స్టవ్ ఫోయ్ ఆ కుటుంబానికి అందజేశారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్ తాజా మాజీ ఉప సర్పంచ్ పద్మ వెంకటేష్, గ్రామ కమిటీ అధ్యక్షుడు ముద్దగాళ్ల లక్ష్మీ నరసయ్య, తాజా మాజీ వార్డ్ సభ్యులు బాసంపల్లి పోచ గౌడ్ కొవ్వూరి వెంకటేష్, వంజరి కొండల్,పంబాల సంతోష్,కుంట రాజు,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బాసంపల్లి రామాగౌడ్,ఎర్రబోయిన బలరాం, దొడ్ల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## అచ్చంపేటలో నకిలీ డాక్టర్ల ఇష్టారాజ్యం




ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- అచ్చంపేట పట్టణంలో ఆర్ఎంపీ ముసుగులో మల్టీ స్పెషాలిటీ వైద్యం అందిస్తున్న నకిలీ డాక్టర్లు రోజురోజుకీ విస్తరిస్తున్నారు. జబ్బు ఏదైనా రెండు సూదులు, మూడు మాత్రలతో సరిపెట్టాల్సిన పరిమితిని మించి శస్త్రచికిత్సలు, గైనకాలజీ, ఇతర ప్రత్యేక వైద్య చికిత్సలు కూడా నిర్భయంగా చేస్తున్నారు.అధికారులు పలుమార్లు హెచ్చరికలు జారీ చేసినా, ఈ నకిలీ డాక్టర్లు 'డోంట్ కేర్' ధోరణితో కొనసాగుతున్నారు.అనుమతులు లేకుండా మూడు పడకల హాస్పిటల్ నడపడం, ఒకే ఇంజెక్షన్ నీళ్లలో కడిగి మరొకరికి వాడటం వంటి ప్రమాదకర చర్యలు కూడా వెలుగులోకి వచ్చాయి.స్థానికులు ఈ నిర్లక్ష్య వైద్యంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, అధికారులు వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

ఆదివారం 03 ఆగస్టు 2025

RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# రామాయంపేటలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్





ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిధి/ రామాయంపేట ఆగస్టు2)మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్రామాయంపేట మండలం దంతిపల్లి గ్రామంలో అంగన్వాడి ప్రాథమిక పాఠశాల ఇందిరమ్మ ఇండ్లు మరియు పరిసరాల పరిశుభ్రతపై పలు సూచనలు చేసిన కలెక్టర్ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు శరవేగంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవడంతోపాటు అంగన్వాడి కేంద్రాలు ప్రాథమిక పాఠశాల బలోపేతానికి కృషి చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.శనివారం రామాయణపేట మండలంలో సుడిగాలి పర్యటన చేసిన కలెక్టర్ ముందుగా దంతిపల్లి గ్రామంలో ,అంగన్వాడీ సెంటర్ ప్రాథమిక పాఠశాలనుతనిఖీ చేశారు అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు ఆటపాటల ద్వారా అందుతున్న విద్యా బోధనలను అంగన్వాడీ టీచర్లను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించి, గ్రామాలలో పరిసరాల పరిశుభ్రత ఫ్రైడే ఫ్రైడే కార్యక్రమంపై అధికారులకు పలు సూచనలు చేశారు.ప్రాథమిక పాఠశాలను.. ఆ తర్వాత అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి.. చిన్నారులతో కలెక్టర్ కాసేపు ముచ్చటించారు చిన్నారులను అంగన్వాడి కేంద్రాలకు పంపేందుకు ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని కలెక్టర్ సూచించారు. పిల్లలకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందిస్తూ, ఆటపాటల ద్వారా పూర్వ ప్రాథమిక విద్యా కార్యక్రమాలను నిర్వహించాలని అంగన్వాడి టీచర్ ను ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించి... లబ్ధిదారులు అందరూ ఇంటి నిర్మాణం చేపట్టేలా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ జరపాలని సూచించారు. ఇసుక, మొరం ఎక్కడి నుండి తీసుకొస్తున్నారు.. ఏమైన ఇబ్బందులు ఎదురవుతున్నాయా అని లబ్ధిదారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు మేస్త్రి లతో పంచాయతీ సెక్రటరీలు సమావేశాన్ని ఏర్పరచుకొని త్వరగా నిర్మాణాల ప్రక్రియ జరిగేలా చూడాలన్నారుదశలవారీగా పూర్తి అవుతున్న నిర్మాణాలకు సంబంధించిన ఫోటోలను ఎప్పటికప్పుడు ఆన్లైన్ లో అప్లోడ్ చేయాలని... లబ్ధిదారులకు త్వరగా నగదు జమఅయ్యేలా చూడాలన్నారు గ్రామాలలో ఫ్రైడే డ్రై డే పటిష్టంగా అమలు కావాలని కలెక్టర్ పలు సూచనలు చేస్తూ ప్రజలు వ్యక్తిగత శారీరక పరిసరాల పరిశుభ్రతపై దృష్టి సారించాలన్నారు నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకుంటూ దోమలు పుట్టకుండా- కుట్టకుండా చూసుకోవాలన్నారు.సీజనల్ వ్యాధులపై అప్రమత్త త అవసరం అని చెప్పారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మనిషిగా పుట్టడం సహజం

## కానీ మానవత్వంతో బ్రతకడం గొప్పతనం



ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్)ఈ ఆధునిక యుగంలో మనిషి ఎదగాలని కాదు, ఇతరులను మించి నిలవాలని నిరంతరం పోటీపడుతున్నాడు. సాటి మనిషి బాధలను గుండెతో గుర్తించే స్పృహ కరువైంది, స్పందించే మనస్సు కనుమరుగైంది.మానవత్వం నీరసించింది. జీవితం కేవలం నడక కాదు ఎదురీతల మధ్య సాగే అవిశ్రాంత సమరం. ఈ పోరాటంలో మౌనం శక్తివంతమైన ఆయుధం, నమ్మకం అడుగడుగునా తోడైన బలం.చీకటి కమ్మినప్పుడే వెలుగు యొక్క విలువ తెలుస్తుంది. అలాగే, వంచన ఎదురైనప్పుడే నిజమైన మనుషుల ఔన్నత్యం బయటపడుతుంది.మనిషి మనసు ఏ మతానికీ, ఏ జాతికీ సొంతం కాదు అది స్పందించినప్పుడే అతడు నిజమైన మానవుడవుతాడు. సాటి మనిషి బాధలో స్పందన లేని మనసు మానవత్వాన్ని కోల్పోయినట్టే. దయ, కరుణ, ప్రేమ ఇవి మనిషికి అమూల్యమైన ఆభరణాలు.వీటిని కోల్పోతే, మనిషి జీవన రాగం పశుత్వంతో సమానం.ప్రతి చిరునవ్వు వెనక ఒక అదృశ్య పోరాటం, ప్రతి మౌనం వెనక ఒక లోతైన గాయం దాగి ఉంటాయి.మనుషులు బయటి రూపాన్ని చూసేందుకు ఆతృతపడతారు, కానీ లోపలి భావాలను అర్థం చేసుకోవడానికి ఎవరూ సిద్ధంగా ఉండరు. ఒక మనిషి విలువ అతడు ఎంత గొప్పగా మాట్లాడాడనే దానిలో లేదు. ఎంత గాంభీర్యంగా మౌనంగా భరించాడనే దానిలోనే ఉంది.మనిషిగా జన్మించడం సహజం, కానీ మానవత్వంతో జీవించడం కొందరికే సాధ్యం .బుద్ధి గలవాడి కంటే, మనసు గలవాడే నిజమైన మానవుడు. మనసున్న మనిషి మాత్రమే మానవత్వ ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటగలడు.. వై యాదగిరి సీనియర్ జర్నలిస్ట్

# నిరుపేద యువకుడి ప్రాణాలు కాపాడిన ఎమ్మెల్యే







(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ): మునుగోడు నియోజకవర్గం చండూరు మండలం తుమ్మలపల్లి గ్రామానికి చెందిన జరిపోతుల రమేష్ గౌడ్ కి ప్రాణాలు కాపాడి మానవత్వం చాటుకున్న మునుగోడు ముద్దుబిడ్డ ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి రమేష్ కి హృదయ స్పందన తక్కువ ఉండటం వలనఅత్యవసరంగా పేస్ మేకర్ మార్చవలసి ఉండగా ఆసుపత్రికి అవసరమయ్యే ఖర్చులకు,ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి నిరుపేద కుటుంబానికి లక్ష రూపాయలు హార్దిక సహాయం అందజేశారు.



# అభివృద్ధికి ఎమ్మెల్యే వివేకానంద్ తోడ్పాటు అభినందనీయం.

కుత్బుల్లాపూర్ ఆగస్టు 02 ( ప్రజా గొంతుక )కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని షాపూర్నగర్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ (యూపీహెచ్సీ) అభివృద్ధి కోసం నేడు వైద్యాధికారి డా. నవనీత, ఎంపీహెచ్, ఏఎన్ఎమ్ సిబ్బందితో కలిసి ఎమ్మెల్యే కే.పీ. వివేకానంద్ ను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఆసుపత్రిలో మౌలిక వసతుల మరమ్మతులు, ఆధునీకరణ అవసరాలను ఆమె వివరించారు.గతంలో పానీం, ఫర్నిచర్, మరుగుదొడ్లు, ఇతర వసతుల అభివృద్ధికి ఎమ్మెల్యే తన స్వంత నిధులతో సహాయపడ్డారని ఆమె గుర్తు చేశారు. అయితే ప్రస్తుతం అవి పాక్షికంగా ధ్వంసమై మరమ్మతులకు అవసరం ఏర్పడిందని తెలిపారు.విషయాన్ని సమగ్రంగా పరిశీలించిన ఎమ్మెల్యే , ప్రజారోగ్యం అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశమని పేర్కొంటూ, అవసరమైన మౌలిక వసతుల పునరుద్ధరణకు తగిన సహకారాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు. భవిష్యత్‌లో ఆసుపత్రి సేవలు మరింత మెరుగవడమే లక్ష్యంగా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే తెలియజేశారు.

# వైశ్య రాజకీయ రణభేరి మహాసభకు పార్టీలకతీతంగా తరలిరావాలి



ప్రజా గొంతుక న్యూస్,(ఆగష్టు02) సూర్యాపేట:మేమెంతో. మాకంతఅనే నినాదంతో నేడు ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు హైదరాబాద్ లోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో వైశ్య వికాస వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు,తెలంగాణ మలి దశ ఉద్యమ నాయకులు డాక్టర్.కాచం సత్యనారాయణ ఆధ్వర్యంలో జరుగు వైశ్య రాజకీయ రణభేరి సభకు పార్టీలకతీతంగా ఆర్యవైశ్యులు పెద్ద ఎత్తున తరలి వచ్చి విజయవంతం చేయాలని శ్రీ వాసవి సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు పూరి సురేష్ శెట్టి ఆదేశానుసారం సూర్యాపేట జిల్లా శ్రీ వాసవిసేవా సమితి అధ్యక్షులు, జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు బచ్చు పురుషోత్తం శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆధ్యాత్మిక,సామాజిక,సేవా రంగం లో ముందు ఉండి నడిపించే వైశ్యులు రాజకీయం గా వెనక బాటుకు గురవుతారని తెలిపారు.మన హక్కులు సాధించుకోవడానికి, మన సత్తా,మన ఐక్యత చాటుటకు హైదరాబాద్ లో జరిగే రాజకీయ రణభేరి సభను విజయవంతం చేసి రాజకీయం గా మన సత్తా ఏమిటో ఇతర పార్టీలకు తెలిసే విధంగా మన ఐక్యత చాటుకుందాం అని తెలిపారు.ఆదివారం ఉదయం 11 గంటలకు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ వాసవి మాత ఆలయం నుండి సుధాకర్ పివిసి మేనేజింగ్ డైరెక్టర్ మీలా మహదేవ్ సహకారం తో రెండు(2) బస్సులను ఏర్పాటు చేసినందున పెద్ద ఎత్తున ఆర్యవైశ్యులు తరలిరావాలని తెలిపారు.

## అంబేద్కర్ కాలనీ గణేష్ ఉత్సవ నూతన కమిటీ...

# అధ్యక్షునిగా తోట్ల శ్రీకాంత్





ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామంలో.. అంబేద్కర్ కాలనీలోని.. ప్రతి సంవత్సరం గణేష్ ఉత్సవాలు పెద్ద ఎత్తున నిర్వహించడం జరుగుతుంది ఈ సందర్భంలోనే... అంబేద్కర్ కాలనీలోని గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు అందరూ కలిసి శుక్రవారం రోజున నూతన కమిటీ అధ్యక్షునిగా తోట్ల శ్రీకాంత్ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.. అలాగే ఉపాధ్యక్షులుగా.. దార నందు, ప్రధాన కార్యదర్శిగా కొమ్ము అనిల్, కోశాధికారిగా నత్తి నరేందర్, కార్యవర్గ సభ్యులుగా.. దార సురేష్, దప్పు ప్రశాంత్, కావలి శివాజీ, ఈ యొక్క కమిటీ అంబేద్కర్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో.. ఎన్నుకోవడం జరిగింది

# భద్రాద్రి జిల్లాలో రజకుల భూముల ఆక్రమణపై నిరసన



ప్రజా గొంతుక న్యూస్ ఆగస్ట్ 2/: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం సర్వే నంబర్ 137/1లో రజకులకు ప్రభుత్వం కేటాయించిన స్థలాలను కొంతమంది భూకబ్జాదారులు ఆక్రమించుకుంటున్నారని, వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని రజక సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు పోగుల లక్ష్మీనారాయణ డిమాండ్ చేశారు. శనివారం భద్రాద్రి జిల్లా కలెక్టరేట్‌లో ఉన్నతాధికారులకు వినతిపత్రం సమర్పించారు. 1986లో ప్రభుత్వం 5 ఎకరాల 20 గుంటల భూమిని రజకులకు కేటాయించిందని, కొందరు అప్పటినుంచి అక్కడ ఇళ్ళు నిర్మించుకుని నివసిస్తున్నారని తెలిపారు. గతంలో మండల తహసీల్దార్ ఇళ్ళు నిర్మించుకోవడానికి వీల్లేదని నోటీసులు ఇచ్చినప్పుడు, రజకులు ఏకమై హైకోర్టు ద్వారా ఆర్డర్ తెచ్చుకున్నారని వివరించారు. కోర్టు ఆదేశాల ప్రకారం ఇంటి పన్నులు చెల్లిస్తూ, విద్యుత్ కనెక్షన్లు కూడా పొందారని చెప్పారు.దీనిపై సంబంధిత అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రజక సంఘం జేఏసీ నాయకులు బాపనపల్లి సత్యవతి, నిమ్మటూరి మోహనరావు, చిదిమల్ల రాజశేఖర్, కనతాల శ్రీన, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనిధి కాన్సెప్ట్ స్కూల్లో ఘనంగా అంతర్జాతీయ

# స్నేహితుల దినోత్సవం



ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావువిద్య తో పాటు విలువలకు ప్రాధాన్యత ఇచ్చే ఈ ప్రాంతంలో ఏకైక పాఠశాల శ్రీనిధిమధిర ( ఆత్కూరు)స్థానిక శ్రీనిధి పాఠశాలలో స్నేహితుల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. సాధారణంగా ఆగస్టు మొదటి ఆదివారం జరుపుకునే ఈ వేడుకలు పాఠశాల వారు ముందుగానే జరిపారు.ఈ సందర్భంగా విద్యార్థులు పరస్పరం శుభాకాంక్షలు చెప్పుకున్నారు స్నేహితుల మధ్య గల బంధాన్ని జ్ఞాపకం చేసుకున్నారు. సంగీతం నృత్యం కవిత్వం బహుమతుల పరస్పర వినిమయం వంటి కార్యక్రమాలు విద్యార్థుల ఉత్సాహాన్ని మరింత పెంచాయి.ఈ వేడుకలో పాఠశాల సెక్రటరీ మరియు కరస్పాండెంట్ బి. అంజన బాబు డైరెక్టర్ చందు డి. శ్రీనివాసరావు ఉపాధ్యాయుల బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.విద్యార్థులకు స్నేహితుల విలువను గుర్తు చేస్తూ మానవ సంబంధాల లోతైన భావాలను బోధించే ఈ కార్యక్రమం అందరికీ గుర్తుండిపోయేలా సాగింది.

# ఎస్ టి పి మరమ్మత్తు పునరుద్ధరణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే గాంధీ



శేరిలింగంపల్లి ప్రతినిధి, ఆగష్టు 02 (ప్రజాగొంతుక) : చందానగర్ డివిజన్ పరిధిలోని దీప్తి శ్రీ నగర్ మరియు శాంతి నగర్ కాలనీ మధ్య గల ఎస్ టి పి లైన్ లో తలెత్తిన సమస్య పరిష్కారానికై చేపడుతున్న మరమ్మత్తు పునరుద్ధరణ పనులను జలమండలి అధికారులతో కలిసి ఎమ్మెల్యే గాంధీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ దీప్తి శ్రీ నగర్, శాంతి నగర్ కాలనీల మధ్య గల ఎస్ టి పి లో తలెత్తిన సమస్య ను సూపర్ సక్కర్ యంత్రం ద్వారా పనులు చేపడుతున్నాం అని, లైన్ లో పేరుకుపోయిన చెత్త చెదారంను తొలగించి నీటి ప్రవాహం సాఫీగా సాగేలా చూడలని, త్వరితగతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో కి తీసుకువస్తామని ఎమ్మెల్యే గాంధీ తెలిపారు. త్వరితగతిన పరిష్కరించి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడలని, డ్రైనేజి మ్యాన్ హోల్ ల ను మరమ్మత్తులను చేపట్టి ఇబ్బంది లేకుండా చూడలని, మళ్లి పునరావృతం కాకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని, సూపర్ సక్కర్ మిషన్ ద్వారా ప్రతి మ్యాన్ హోల్ లో చెత్త చెదారం లేకుండా పూడిక తీసి, నీటి ప్రవాహం సాఫీగా సాగేల చూడలని, అవసరమున్న చోట మ్యాన్ హోల్స్ ను మరమ్మత్తులు చెపట్టి అందుబాటులో కి తీసుకోవాలని జలమండలి అధికారులకు %ూాజ% చైర్మన్ గాంధీ తెలియచేసారు. కాలనీ వాసులకు ప్రశాంతమైన, ఆహ్లాదకరమైన వాతావరణం కల్పిస్తామని, ఏ చిన్న సమస్య వచ్చిన తన దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తానాని, ప్రతి కాలనీ లో మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామని శేరిలింగంపల్లి నియోజకవర్గం ను, అన్ని రంగాలలో అభివృద్ధి చేసి అగ్రగామి నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో జలమండలి అధికారులు మేనేజర్ శిరీష, వర్క్ ఇన్స్పెక్టర్ కిష్టప్ప మరియు నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

ఆదివారం 03 ఆగస్టు 2025

## ప్రజల ఆరోగ్య భద్రతే లక్ష్యంగా స్పెషల్ డ్రైవ్ :

# కార్పొరేటర్‌రాగంనాగేందర్ యాదవ్




శేరిలింగంపల్లి ప్రతినిధి, ఆగష్టు 02 (ప్రజాగొంతుక) : ప్రజల ఆరోగ్య భద్రతే లక్ష్యంగా స్పెషల్ డ్రైవ్ నిర్వహించినట్లు.. కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. శేరిలింగంపల్లి డివిజన్ లో గల రాజీవ్ గృహకల్ప పరిసర ప్రాంతలలో ఏ ఏం హెచ్ ఓ డాక్టర్ శ్రీకాంత్, జిహెచ్ఎంసీ వివిధ శాఖల అధికారులతో కలిసి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పరిశీలించారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ రోడ్లు, కాలనీలు, బహిరంగ ప్రదేశాల్లోని చెత్తను, మురుగు కాలువలను శుభ్రం చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. జిహెచ్ఎంసీ మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ లో ఆకతాయిలు రాత్రి వేళల్లో అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్నారని, స్థానికవాసులు కార్పొరేటర్ దృష్టికి తీసుకురాగ వెంటనే సంబంధిత అధికారులకు ఎటువంటి సమస్య తలెత్తకుండ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. దోమలు పుట్టకుండా, కుట్టకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై, డ్రైవ్ లో భాగంగా స్థానిక ప్రజలకు, అధికారులు, సిబ్బంది అవగాహన కల్పించాలని కార్పొరేటర్ సూచించారు. ప్రజలందరూ పరిశుభ్రత బృందాలకు సహకరించాలని, పబ్లిక్ ప్రదేశాల్లో వ్యర్థాలను వేయవద్దని, పరిశు భ్రమైన వాతావరణం వ్యాధులను వ్యాప్తిని అరికట్టెందుకు, ప్రజారోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని స్థానిక ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎంహెచ్ఓ డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి, టౌన్ ప్లానింగ్ ఏసీపి వెంకట్ రమణ, జిహెచ్ఎంసీ కమ్యూనిటీ ఆర్గనైజర్ శ్రీకాంత్, ఏంటమలజీ ఏఈ తనూజ, సీనియర్ నాయకులు కొండల్ రెడ్డి, వార్డ్ మెంబర్ శ్రీకళవెంకటేశ్వర్లు, పురం విష్ణువర్ధన్ రెడ్డి, సౌజన్య, సారయ్య గౌడ్, శానిటేషన్ స్టాఫ్, స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.

## మర్రిగూడ మండల కేంద్రంలో

# 30 పడకల ఆస్పత్రి తనిఖీ..



(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ): మర్రిగూడ మండలంలోని 30 పడకల ఆస్పత్రి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డిఎంహెచ్ఓ డాక్టర్. పుట్ట శ్రీనివాస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పలు రికార్డులను పరిశీలించి వైద్యులతో సమావేశమయ్యారు. గర్భిణీలకు అందిస్తున్న ఆహారం టీబీ ముక్త అభియాన్, పురోగతి డయాలసిస్ సెంటర్ పనితీరు సీజనల్ వ్యాధుల నియంత్రణపై డాక్టర్ పుట్ట శ్రీనివాస్ పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ .శంకర్ నాయక్ ,డాక్టర్ దీపక్, డాక్టర్ శాలిని ఇతర సిబ్బంది పాల్గొన్నారు

# స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుతాం




ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: రాబోయే స్థానిక సంస్థలు ఎన్నికల్లో సిపిఎం పార్టీ సత్తా చాటి ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు సాగుతామని సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు మాజీ డిసిసిబి చైర్మన్ యలమంచి రవికుమార్ తెలిపారు. శనివారం భీమవరం గ్రామంలో సోయం జోగారావు అధ్యక్షతన నిర్వహించిన సోయం వీరస్వామి మూడో వర్ధంతి సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సోయం వీరస్వామి స్మారక స్తూపం వద్ద వీరస్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా యలమంచి రవికుమార్ మాట్లాడుతూ సోయం వీరస్వామి సిపిఎం పార్టీ శాఖ కార్యదర్శిగా, మండల కమిటీ సభ్యునిగా, మారాయిగూడెం పంచాయతీ ఉప సర్పంచ్ గా పనిచేస్తూ నిత్యం ప్రజల్లో ఉండేవారని అన్నారు. అదేవిధంగా పోలవరం కేసులో 16 రోజులు జైలు శిక్ష అనుభవించడం ఆయన పోరాట పటిమకు నిదర్శనం అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కారం పుల్లయ్య, సొసైటీ డైరెక్టర్ బొల్లి సూర్యచంద్రరావు జిల్లా కమిటీ సభ్యులు ఎలమంచి వంశీకృష్ణ, మండల కమిటీ సభ్యులు సోయం నాగమణి, కూరం వీరభద్ర , అర్జున్, రంగయ్య, సాయి కిరణ్, సున్నం వెంకట్ రమణ తదితరులు పాల్గొన్నారు.

## రిటైర్డ్ ఎమ్ఈవో దంపతులకు

# భద్రాచల రామయ్య తలంబ్రాలు



గజ్వేల్ ఆగస్టు 02 ( ప్రజా గొంతుక ) భద్రాచల రాములవారి కళ్యాణ ముత్యాల తలంబ్రాలు, కళ్యాణ శేషవస్త్రాలను శనివారం నాడు సిద్దిపేట జిల్లా గజ్వేల్ కు చెందిన రిటైర్డ్ ఎమ్.ఈ.వో యెలగందుల సుకేందర్ లక్ష్మీ దంపతులకు తలంబ్రాల పవిత్రత తెలియజేసి అందజేసి ఆశీర్వాచనాలు అందించిన శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సేవాసంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు. ఈ సందర్భంగా మాట్లాడుతూ....గత 20 సంవత్సరాలనుండి 1కోటి 20లక్షల రామనామాలు లిఖించి రామకోటి సంస్థకు అందించి భక్తిని చాటుకున్న గొప్ప భక్తులని కొనియాడారు. వీరి ఆధ్యాత్మిక సేవ అమోఘం అని, ఎంతో మంది దంపతులకు వీరు ఆదర్శంగా నిలిచారన్నారు. రామకోటి సంస్థకు ఆదర్శ దంపతులుగా నిలిచారన్నారు. భద్రాచల కల్యాణానికి గోటి తలంబ్రాలు అందించి, ఇప్పుడు కళ్యాణ తలంబ్రాలు అందజేస్తున్నామన్నారు. భద్రాచల తలంబ్రాలు కొన్నైనా మన ఇంటిలో ఉంటే శ్రీరామరక్ష అన్నారు.



# కాంగ్రెస్ పార్టీ బీసీలపై కపట నాటక వైఖరికి నిరనసగా మహాధర్నా...

పాల్గొన్న శేరిలింగంపల్లి బిజెపి పార్టీ శ్రేణులు శేరిలింగంపల్లి ప్రతినిధి ఆగష్టు 02 (ప్రజాగొంతుక) : కామారెడ్డి డిక్లరేషన్ పేరిట కాంగ్రెస్ పార్టీ బీసీలపై కపట నాటక వైఖరికి నిరనసగా బీజేపీ పార్టీ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో నిర్వహించిన మహాధర్నా కార్యక్రమానికి భారీ సంఖ్యలో శేరిలింగంపల్లి బీజేపీ నాయకులు, కార్యకర్తలతో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి ఇంఛార్జి రవికుమార్ యాదవ్ అధికారం కోసం కామారెడ్డి డిక్లరేషన్ పేరుతో బీసీలకు హామీలిచ్చి, అధికారంలోకి వచ్చాక బీసీ సంక్షేమానికి ఇస్తానన్న 20000 వేల కోట్ల నిధులు , బీసీ యువత ఇప్పిస్తామన్న రుణాలు మాట ఎత్తకుండా, 42 శాతం రిజర్వేషన్లు అని చెప్పి అందులో ముస్లింలకు 10 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ 32 శాతం మాత్రమే అని చెప్పకనే చెబుతూ,42 శాతం రిజర్వేషన్లు ఇప్పించేవరకు వరకు పోరాడుతాం అని మాయమాటలతో మభ్యపెడుతూ, బీసీలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి నిరసనగా ఇందిరాపార్క్ ధర్నాచౌక్ వద్ద బిజెపి తెలంగాణ ఓబిసి మోర్చా ఆధ్వర్యంలో నిర్వహించిన మహాధర్నా కార్యక్రమానికి భారీ సంఖ్యలో శేరిలింగంపల్లి నియోజకవర్గ బీజేపీ నాయకులు రాధాకృష్ణ యాదవ్, రమణయ్య, అశోక్ యాదవ్, సత్యనారాయణ రాజు, ఆంజనేయులు సాగర్, నరసింహ చారి, గణేష్, జితేందర్, లక్ష్మణ్, పద్మ ,వరలక్ష్మి, శివ సింగ్, పాల్గొన్నారు.



# వగ్గు జనార్ధన్ సేవలు మరువలేనివి

ప్రజా గొంతుక న్యూస్,(ఆగష్టు02) సూర్యాపేట:వగ్గు జనార్ధన్ ప్రధానోపాధ్యాయులుగా ప్రాథమిక పాఠశాలల అభివృద్ధికి విశేషమైన కృషి చేశారని,వారి సేవలు మరువలేనివని పిఆర్ టి యు రాష్ట్ర అధ్యక్షులు గుండు లక్ష్మణ్ అన్నారు. మోతే మండలం నామవరం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వగ్గు జనార్ధన్ పదవి విరమణ కార్యక్రమం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ లక్ష్మీ గార్డెన్స్ నందు కనుల పండుగ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మణ్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిఆర్ టి యు కృషి ఫలితంగానే ఉపాధ్యాయులకు ప్రమోషన్లు ఇవ్వడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంగీకరించారని, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి ముఖ్యమంత్రిని కలిసి మాట్లాడడం వల్లనే ప్రమోషన్లు సాధ్యం అయినాయని అన్నారు. వగ్గు జనార్ధన్ పదవివిరమణ తరువాత ఆరోగ్యవంతమైన జీవితం గడపాలని అన్నారు. సూర్యాపేట జిల్లాలో ఉపాధ్యాయులు అత్యధిక సంఖ్యలో పిఆర్టియు యూనియన్ లో చేరి సంఘం అభివృద్ధికి కృషి చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి పిఆర్టియు ఎల్లప్పుడూ కృషి చేస్తుందని అన్నారు. నూతన పెన్షన్ విధానం రద్దు చేసి, పాత పిఎఫ్ పెన్షన్ విధానాన్ని తీసుకురావడానికి తమ వంతు కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో వగ్గు జనార్ధన్ రోజారమణి దంపతుల ను ఉపాధ్యాయులు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు జిల్లా అధ్యక్షుడు తంగెళ్ళ జితేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి తీగల నరేష్, అసోసియేటెడ్ అధ్యక్షుడు అల్లాడి సత్యనారాయణ, టీఎస్ సీపీఎస్ఈ యు అధ్యక్షుడు లక్కపాక ప్రవీణ్ కుమార్, పిఆర్టీయు మోతే మండల అధ్యక్షుడు ఊట్కూరు వెంకటరెడ్డి, ప్రధాన కార్యదర్శి మడిపెల్లి కిరణ్, ఒగ్గు జనార్ధన్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు



# అనుముల ప్రాజెక్టు పరిధిలో ప్రపంచతల్లిపాల వారోత్సవాలు

(నల్లగొండ జిల్లా ప్రతినిధి) షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: ఆగస్టు: 02 నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం ఆగస్టు మొదటి వారంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు ప్రతి సంవత్సరం నిర్వహించడం జరుగుతుంది అందులో భాగంగా ఈ రోజు అనుముల ప్రాజెక్టు సిడిపిఓ ఉదయశ్రీ మేడం హాలియా లోని ప్రైవేట్ హాస్పిటల్ విజిట్ చేసినారు డెలివరీ అయిన బాలింతకు పుట్టిన శిశువుకు ముర్రు పాలు త్రాగిస్తే రోగనిరోధక శక్తి పెరిగి అంటువ్యాధుల బారిన పడకుండా ఉంటుందని అలాగే ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని తల్లిపాల ద్వారా పిల్లలకు కావలసిన పోషకాలు అందుతాయని నెలలోపు వరకు శిశువుని వెచ్చదనంగా ఉంచాలని,బాలింత కూడా తగిన పోషకాహారం తీసుకోవాలని తల్లి తీసుకున్న ఆహారంలోనే బిడ్డకు పాల ద్వారా పోషకాలు అందుతాయి అని చెప్పినారు, ఏ సి డి పి ఓ సువర్ణ, సూపర్వైజర్ రమాదేవి, శశికళ, అంగన్వాడీ టీచర్, పుష్ప,పాల్గొనడం జరిగింది......

## ఎమ్మెల్యే గాంధీని కలిసిన ప్రయివేట్

# పాఠశాలల యాజమాన్య సంఘం



శేరిలింగంపల్లి ప్రతినిధి, ఆగష్టు 02 (ప్రజాగొంతుక) : శేరిలింగంపల్లి మండల గుర్తింపు పొందిన ప్రయివేట్ పాఠశాలల యాజమాన్య సంఘం అసోసియేషన్ కు ఎన్నికైన నూతన కార్యవర్గ సభ్యులు ఎమ్మెల్యే గాంధీ ని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నుకోబడిన కార్యవర్గ సభ్యులను ఎమ్మెల్యే గాంధీ శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నుకోబడిన అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ పాఠశాలలకు ట్రేడ్ లైసెన్స్ సహా ఇతర ప్రైవేట్ పాఠశాలల సమస్యలపై ఎమ్మెల్యే గాంధీతో చర్చించారు. దీంతో సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ తన దృష్టికి వచ్చిన మీ ప్రతి సమస్య పరిష్కారానికి తన వంతు శాయశక్తులా కృషి చేస్తానని, మీ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పారిష్కారం అయ్యేలా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులు %-% అధ్యక్షుడు ఏ.ఆర్.పవన్ కుమార్, కార్యదర్శి పి. త్రిమూర్తులు, ఖజాంచి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. వీరితో పాటు రాష్ట్ర, జిల్లా స్థాయి అసోసియేషన్ నాయకులు పి.అనిల్ కుమార్, శ్రీకాంత్ రెడ్డి ,గాయం భీష్మా రెడ్డి, బరుసు వెంకటేశ్వరరావు, బందా నరేంద్రబాబు, ఎన్.ఎస్. రావు, ఏ.బీ.ఎన్ శ్రీనివాస్ రావు, డి.విజయ్ కుమార్, శ్రీనివాస్ శంకర్ ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## గ్రేటర్ హైదరాబాద్ సమగ్ర

# అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం.




జిహెచ్ఎంసీ అధ్వర్యంలో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్.. శేరిలింగంపల్లి ప్రతినిధి, ఆగష్టు 02 (ప్రజాగొంతుక) : జిహెచ్ఎంసీ ఆధ్వర్యంలో హఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలోని యూత్ కాలనీ, సాయి నగర్ హఫీజ్‌పేట్ డివిజన్ కార్పొరేటర్ పూజిత గౌడ్, డిప్యూటీ కమిషనర్ శశిరేఖతో కలిసి ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా బస్తీలో పాదయాత్ర చేస్తూ జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. బస్తీలో చేపట్టవలసిన అభివృద్ధి పనులు, సమస్యలపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శానిటేషన్, యూబిడి, ఎంటోమాలజీ, టౌన్ ప్లానింగ్,ఎలక్ట్రికల్ ఇతర అధికారుల సమన్వయంతో శానిటేషన్ డ్రైవ్ ద్వారా గ్రేటర్ హైదరాబాద్ పూర్తి సిబంధి సమన్వయంతో పనిచేస్తుందని, తీవ్ర శుభ్రత, డెంగ్యూ నియంత్రణ, పణిచేరు ప్రాంతాల క్లీనప్,ప్రజల భాగస్వామ్యం ద్వారా హెచ్చిరి మానవ ఆరోగ్య పరిరక్షణపై దృష్టి పెట్టడం ఈ డ్రైవ్ ముఖ్య ఉద్దేశం అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నల్ల సంజీవ రెడ్డి, బాలింగ్ యాదగిరి గౌడ్, కనకమమిడి నరేందర్ గౌడ్, సయ్యద్ తెహేర్ హుస్సేన్, సంజు సాగర్, కామోజీ, ముజీబ్, డేవిడ్, హనీఫ్, పాషా, జమీర్, నదీమ్, పద్మారావు తదితరులు పాల్గొన్నారు.

## నాంపల్లి పెట్రోల్ బంకులో,

# ఎన్ఫోర్స్మెంట్ డిటిరఘునందన్ తనిఖీ



ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ, (నాంపల్లి): నాంపల్లి మండల కేంద్రంలో బీపీసీ ఎల్ పెట్రోల్ బంకును శనివారం పౌరసరఫరాల శాఖ ఎన్ఫోర్స్మెంట్ డిటి రఘునందన్ అకస్మికంగా తనిఖీ చేశారు. బల్కు లూజ్ సేల్స్ ను ఆపాలని యజమానుల కు రఘునందన్ సూచించారు. ట్రాక్టర్లో డీజిల్ ,పెట్రోల్ అక్రమంగా సరఫరా చేస్తున్నారన్న సమాచారం తన దృష్టికి వచ్చిందని తెలిపారు. ఇలాంటి చర్యలు పునరావృత్తమైతే పెట్రోల్ బంకు యజమానులపై కఠిన చర్యలు తీసుకుంటామని డిటి రఘునందన్ హెచ్చరించారు.

# మహమ్మదాబాద్ కళాశాల ఆశయ సారథి రవీందర్ గారిని ఘనంగా సన్మానించిన ‘షష్ట్యాబ్ధి’”



మహమ్మదాబాద్ ఆగస్టు 2 ప్రజా గొంతుక న్యూస్ మహబూబ్ నగర్ జిల్లా మహమ్మదాబాద్ మండలం మహమ్మదాబాద్ జూనియర్ కళాశాల మొదటి ప్రిన్సిపల్ గా సేవలందించిన రవీందర్ గారు పదోన్నతి పై బదిలీ అయిన సందర్భంగా వారిని “షష్ట్యాబ్ధి స్టూడెంట్స్ అసోసియేషన్” ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా సాధింపజేయడంలో ఇంటర్మీడియట్ విద్యాధికారి కౌసర్ జహాన్ మాట్లాడుతూ,”రవీందర్ గారు అంకితభావంతో పనిచేసే వ్యక్తి వారి నిబద్ధతకు నిర్వచనం వారు. ఈ కళాశాల ఉత్తమ ఫలితాలు ఆయన పాత్ర అమోఘం. విద్యార్థులు చదువుతోపాటు సంస్కారం ఉంటేనే అది నిజమైన చదవని. అలాంటి విద్యను అందించడంలో రవీందర్ గారు ముందుంటారని” ప్రశంసించారు. కళాశాల సీనియర్ అధ్యాపకులు పాష,షష్ట్యాబ్ధి స్టూడెంట్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి విజయానంద్ రెడ్డి, ఉపాధ్యక్షులు రాంరెడ్డి ,సభ్యులు రాంలాల్, రాజేశ్వర్, బాలరాజ్, ముంతాజ్, శ్రీరాములు, సీనయ్య, కమతం ప్రదీప్ రెడ్డి, అనంతయ్య, గోపాల్ వేణు, మరియు అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
# ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు     చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





## ఎంపీ వద్దిరాజు తోడల్లుడు
## బాబూరావు స్వర్గస్తులయ్యారు

ప్రజా గొంతుక/ హైదరాబాద్ /ఆగస్టు/ 2 రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తోడల్లుడు బూర ముత్తిలింగం (బాబూరావు) శుక్రవారంఅర్ధరాత్రిశనివారంతెల్లవారుజామునస్వర్గస్తులయ్యారు.సమాచారం తెలిసిన వెంటనే ఎంపీ రవిచంద్ర ఢిల్లీ నుంచి హుటాహుటిన బయలుదేరి హైదరాబాద్ మన్సూరాబాద్ లోని బాబూరావు నివాసానికి చేరుకుని ఆయన భౌతికకాయాన్ని సందర్శించారు.ఎంపీ రవిచంద్ర-విజయలక్ష్మీ,పెద్దన్న-వదినె వద్దిరాజు కిషన్ -శశిరేఖ, తమ్ముడు-మరదలు వద్దిరాజు వెంకటేశ్వర్లు-ఉమా మహేశ్వరి, కూతుళ్లు జే.ఏన్.సునీత, డాక్టర్ గంగుల గంగాభవాని తదితర కుటుంబ సభ్యులు,బంధువులు బాబూరావు పార్థివదేహంపై పూలదండలు వేసి నివాళులర్పించారు.వద్దిరాజు సోదరులు తమ కుటుంబ సభ్యులతో కలిసి శోకతప్తులైన దివంగత బాబూరావు సతీమణి రాజ్యలక్ష్మీ,కూతుళ్లు-అల్లుళ్లు స్రవంతి-నర్సింహారావు,శ్రావణి-సంపత్ లను ఓదార్చి, పరామర్శించారు,ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు.ఎంపీ రవిచంద్ర,పెద్దన్న కిషన్, తమ్ముడు వెంకటేశ్వర్లు తదితరులు స్వర్గీయ బాబూరావు భౌతికకాయాన్ని ఉంచిన పాడేను మోసి అంతిమయాత్రల పాల్గొన్నారు.బాబూరావు సోదరుడి కుమారుడు సతీష్ చేత అంతిమ సంస్కారాలు జరిపించారు.దివంగత బాబూరావు పార్థివదేహాన్ని అత్త గూడ వెంకటనర్సమ్మ,ఆమె కుమారులు రాజేష్, సతీష్,సమీప బంధువు వద్దిరాజు రమేష్ తదితరులు సందర్శించి శ్రద్ధాంజలి ఘటించారు


## సమస్య ఎక్కడుంటేఅక్కడికి నేనే వస్తా





కార్మికునిగా..మారిన సీనియర్ జర్నలిస్ట్ చిక్కిరి శ్రీకాంత్ పెద్దపులి నాగారం గ్రామంలో డ్రైనేజ్ సమస్య పంచాయతీ కార్యాలయంలో నిధులు లేక.. ఆగిపోయిన పనులు ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం పెద్దపులి నాగారం గ్రామంలో... ఐదవ వార్డ్ లో సమస్య ఉంది అన్న వెంటనే.. తెలుసుకొని అక్కడికి వెళ్లి.. సమస్యలు అడిగి తెలుసుకోవడం జరిగింది చాలా రోజుల నుంచి అక్కడ డ్రైనేజీ సమస్య ఉంది అని బస్తీ వాసులు తెలియజేయడం జరిగింది.. స్వయంగా.. ఇందులో నిజం ఎంత ఉంది అని.. డ్రైనేజీ లేపి చూసినట్లయితే.. అక్కడ చాలా పెద్ద సమస్యనే ఉంది అటువైపు ముందుకు వెహికల్స్ పోయిన కారణంగా.. అక్కడ ఉన్నటువంటి దాదాపు మూడు నాలుగు డ్రైనేజీలు లోపలికి కృంగిపోవడం జరిగింది వెంటనే అధికారుల దృష్టికి తీసుకెళ్లడం ప్రయత్నం చేయగా.. గ్రామపంచాయతీ నిధులు లేవు అని పంచాయతీ కార్యదర్శి తెలియజేయడం జరిగింది అయితే అంతేకాకుండా.. ఇప్పుడు ఉండేది వర్షాకాలం కాబట్టి చిన్నపిల్లలు ఉంటారు.. దోమల మందు పిచకరీ చేయాలని. పంచాయతీ కార్యదర్శి కి తెలియజేయడం జరిగింది... పంచాయతీ నిధులు లేకపోవడంతో.. పంచాయతీ కార్యదర్శి ఏమి చేయలేని పరిస్థితి.. దీనిని వెంటనే ఉన్నత అధికారులు ఈ సమస్యను పట్టించుకోని గ్రామంలో ఉన్నటువంటి సమస్యలు తెలుసుకొని.. డ్రైనేజ్ సమస్య. దోమల మందు.. ఇలా చెప్పుకుంటూ పోతే.. చాలా సమస్యలు ఉన్నాయి.. దయచేసి ఇప్పటికైనా.. గ్రామ పెద్దలు.. యువజన సంఘ నాయకులు.. గ్రామంలో ఉన్న సమస్యలపై దృష్టి పెట్టి ఉన్నత అధికారులకు దగ్గరికి యొక్క సమస్యను తీసుకెళ్లి పరిష్కరించవలసిందిగా విజ్ఞప్తి చేయడం జరుగుతుంది..

## బోళ్ల బిక్షపతి కుటుంబాన్ని
## పరామర్శించినగల్లాసత్యనారాయణ



ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు బోనకల్ మండలం రావినూతల గ్రామానికి చెందిన భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు బోళ్ల బిక్షపతి తండ్రి బోళ్ల చిన్న లక్ష్మయ్య ఇటీవల స్వర్గస్తులయ్యారు. ఈ విషయం తెలుసుకున్న భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర నాయకులు జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఇన్చార్జ్ గల్లా సత్యనారాయణ కుటుంబ సభ్యులతో కలిసి బోళ్ల బిక్షపతి తో పాటు వారి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది.ఈ సందర్భంగా గల్లా సత్యనారాయణ మాట్లాడుతూ బోళ్ల బిక్షపతి తండ్రి బోళ్ల లక్ష్మయ్య మరణం తనను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని, బోళ్ల బిక్షపతి తో పాటు వారి కుటుంబంతో తనకు 20 సంవత్సరాల అనుబంధం ఉన్నదని బోళ్ల చిన్న లక్ష్మయ్య ఎప్పుడు చూసినా చాలా ఆరోగ్యంగా ఉత్సాహంగా సేవా కార్యక్రమాల్లో పాల్గొనే వారిని అదేవిధంగా బోల్ల చిన్న లక్ష్మి వారి చిన్నతనంలో నాటకాల పైన ఉన్న శ్రద్ధతో శ్రీరాముని పాత్ర శ్రీకృష్ణుని పాత్ర పోషించారని ఇప్పటికీ రామాయణం మహాభారతం గురించి ఈ తరం వారికి వివరిస్తూ ఉండేవారని, అటువంటి మంచి మనిషి ఆకస్మికంగా మరణించడం అత్యంత దిగ్భ్రాంతికి గురిచేసిందని ఇటువంటి కష్ట సమయంలో వారి కుటుంబానికి ఆ భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని అన్నారు.



## మద్దూరు పాఠశాలలో ఘనంగా
## బోనాల పండుగ వేడుకలు.

మద్దూరు::(ప్రజాగొంతుక,ప్రతినిది.బాలకృష్ణ) ఆగస్ట్:02: సిద్దిపేట జిల్లా, మద్దూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం రోజు విద్యార్థిని విద్యార్థులు తెలంగాణ రాష్ట్ర పండుగ అయినటువంటి బోనాల పండుగ వేడుకలను, అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. పాఠశాలలో ఉన్నటువంటి విద్యార్థినిలు బోనాలను సాంస్కృతిక పద్ధతిలో అలంకరణ చేసి అమ్మవారి వేషధారణలో తయారయ్యి బోనాలతో వెళుతూ అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. అదేవిధంగా ఈ వేడుకలో కొందరు విద్యార్థులు పోతరాజు విన్యాసాలను ప్రదర్శించడం జరిగింది. మరియు అమ్మవారి వేషధారణ చేసినటువంటి విద్యార్థినులను పోతరాజు విన్యాసాలు ప్రదర్శించినటువంటి విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు అభినందించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విద్యార్థులకు బోనాల పండుగ యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ సంస్కృతి సంప్రదాయాలను నిత్యజీవితంలో ఒక భాగంగా చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను
## కలిసిన.. మూల ప్రేమ్ సాగర్



ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం ఓదెల మండలంలోని అబిడిపల్లె గ్రామంలో శనివారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియుకార్యకర్తలతో కలిసి ఇందిరమ్మ ఇండ్లు కట్టుకుంటున్న లబ్ధిదారులను కలిసి ఇళ్లను సందర్శించి వాటిని తొందరగా కట్టుకొని ప్రభుత్వం నుండి పొందాల్సిన 5లక్షల రూపాయల సహాయాన్ని పొందాలని సూచించారు. ఇండ్ల నిర్మాణం లో ఏమైనా ఇబ్బందులు ఉంటే మా నాయకుల దృష్టికి తీసుకు వస్తే వారు ఎమ్మెల్యే విజయరమణా రావుతో మాట్లాడి మీకు కావలసిన సహాయాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు. అలాగే గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కూడా అందర్ని సమన్వయం చేసుకొని ముందుకు వెళ్లని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ముత్తారం పి.హెచ్.సి ను ఆకస్మికంగా తనిఖీ
## చేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ముత్తారం పి.హెచ్.సి ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ల్యాబ్ లో జరుగుతున్న వైద్య పరీక్షల వివరాలను, స్టాఫ్ అటెండెన్స్ పరిశీలించారు. ఫార్మసీ విభాగంలో అవసరమైన మందులు అందుబాటులో ఉన్నాయో లేదో అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో ఎంత మంది ఔట్ పేషెంట్ వస్తున్నారో ఆరా తీశారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఔట్ పేషంట్ లలో వ్యాధి లక్షణాలు ఉన్న ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా పరీక్షలు నిర్వహించాలని, ముందస్తుగా వ్యాధి నిర్ధారణ జరిగితే మెరుగైన చికిత్స అందించేందుకు అవకాశం ఉంటుందని కలెక్టర్ తెలిపారు. ఆసుపత్రి సిబ్బంది సకాలంలో విధులకు హాజరు కావాలని , సమయ పాలన పాటించాలని అన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ అమరేందర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## బండోనిపల్లి గ్రామంలో ఎనుముల
## నారాయణ రెడ్డి కుటుంబాన్ని

పరామర్శించిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి ప్రజా గొంతుక:వెల్దండ మండలం బండోనిపల్లి గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన ఎనుముల నారాయణ రెడ్డి కుటుంబాన్ని ఐక్యత ఫౌండేషన్ అధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు, టాస్క్ సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి పరామర్శించారు. మృతుని కుమారుడు ఎనుముల శేఖర్ రెడ్డి, కుటుంబ సభ్యులను కలిసి వారి దుఃఖసమయంలో ధైర్యం చెప్పారు. ఈ కష్టకాలంలో తాను, తన సహచరులు కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానికులు ఉమాపతి, బిక్షపతి, ఉపేందర్, రవి, సురేష్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.




## హత్నూర రేషన్ కార్డుల పంపిణీ
## కార్యక్రమం లో రసాబాస

చెక్కుల పంపిణీ కార్యక్రమానికి వచ్చిన నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి కార్యక్రమం మధ్యలో సీఎం చిత్ర పటానికి పాలాభిషేకం చేయాలని కోరిన కాంగ్రెస్ నేతలువద్దంటూ వారించిన ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డిదాంతో బీఆర్ ఎస్, కాంగ్రెస్ శ్రేణుల మధ్య తోపులాట.. కార్యక్రమంలో గందరగోళం ఇరువర్గాలను సముదాయించి బయటకు పంపిన పోలీసులు ప్రజా గొంతుక//హత్నూర ఆగస్టు02//సంగారెడ్డి జిల్లా హత్నూర మండల కేంద్రంలోని రైతు వేదికలు అధికారులు ఏర్పాటు చేసిన షాది ముబారక్ కళ్యాణ లక్ష్మి కొత్త రేషన్ కార్డు పంపిణీ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ నాయకులు. బీ ఆర్ఎస్ నాయకులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సీఎం ఫోటో ఫ్లెక్సీ తో పాలాభిషేకం చేస్తామని కాంగ్రెస్ నాయకులు సీఎం ఫ్లెక్సీ ఫోటోను తీసుకొని పాలాభిషేకం చేయడానికి వచ్చిన కాంగ్రెస్ నాయకులను ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి అభ్యంతరం తెల్పడంతో గందరగోళం మారింది. బీ ఆర్ఎస్ నాయకులు సీఎం డౌన్ డౌన్ నినాదాలు చేయగా, కాంగ్రెస్ నాయకులు సునీత రెడ్డి డౌన్ డౌన్ అంటూ కాంగ్రెస్ నాయకులు నినాదాలు ఒకరిపై ఒకరు నినాదాలు చేసుకున్నారు, బీ ఆర్ఎస్ నాయకులు అదునుగా భావించిన సీఎం ఫోటోను బీఆర్ఎస్ నాయకులు చించేయడం వల్ల అధికార కార్యక్రమంలో బీ ఆర్ఎస్ కాంగ్రెస్ నాయకుల మధ్య తోపులాట జరిగింది.అంతలోనే పోలీసులు జోక్యం చేసుకొని ఎలాంటి గొడవలు జరగకుండా నాయకులను చదరగొట్టి హాల్ నుండి బయటకు పంపించారు, అనంతరం షాదీ ముబారక్ కళ్యాణ్ లక్ష్మి.రేషన్ కార్డ్ పంపిణీ లబ్ధిదారులకు అందించి కార్యక్రమం కొనసాగించారు. . కార్యక్రమం ముగించుకొని హత్నూర పోలీస్ స్టేషన్లో ఇరువర్గాల నాయకులు ఒకరిపై ఒకరు ఫిర్యాదు చేసుకున్నారు.గతంలోనూ ప్రభుత్వ కార్యక్రమాలలోనే పలుమార్లు ఇదే తరహాలో రెండు పార్టీల మధ్య గొడవలు జరిగాయని పలువురు చర్చించుకున్నారు.

## మత్స్యకారుల సమస్యలను
## పరిష్కరించాలని మత్స్య శాఖ
## మంత్రికి వినతి పత్రం



ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం మత్స్యకారుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని రాష్ట్ర మత్స్యశాఖ మంత్రి వాకిడి శ్రీహరి ముదిరాజును పెద్దపల్లి జిల్లా మత్స్య పరిశ్రామిక సహకార సంఘం జిల్లా డైరెక్టర్లు వినతి పత్రం ఇచ్చారు. శనివారం హైదరాబాద్ లోని సచివాలయంలో మంత్రి కార్యాలయంలో రాష్ట్ర మత్స్య శాఖ మంత్రి వాకిటి శ్రీహరి ముదిరాజును మత్స్య పరిశ్రామిక సహకార్ సంఘం జిల్లా డైరెక్టర్లు ముకుమ్మడిగా కలిసి పలు సమస్యల పై వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా డైరెక్టర్లు మాట్లాడుతూ,, ముఖ్యం గా తెలంగాణ ప్రభుత్వం అందించే ఉచిత చేప పిల్లల పంపిణీ గత ఏడాది నాసిరకం ఉండడం తో' చేప పిల్లలను చాలా ఆలస్యంగా ఇవ్వడంతో రాష్ట్ర వ్యాప్తంగా ఎవరు తీసుకోకుండా వెనుకకు పంపించడం జరిగిందన్నారు. ఈ యేడాది అయిన నాణ్యమైన పెద్ద చేప పిల్లలను సరైన సమయంలో అందించాలని అన్నారు. అలాగే మత్స్యకారులకు మత్స్యశాఖ ఆధ్వర్యంలో పలు నూతన పథకాలను ప్రవేశ పెట్టి మత్స్యకారులకు తోడుగా ఉండాలని రాష్ట్ర మత్స్య శాఖ మంత్రి వాకిడి శ్రీహరి ముదిరాజును కోరమన్నారు. మా సమస్యలను విన్న మంత్రి సానుకూలంగా స్పందించారన్నారు. గత యేడాది లాగ జరిగిన తప్పులు ఈసారి పునరావృతం కాకుండా తగు చర్యలు తీసుకుం టానని హామీ ఇచ్చారన్నారు. మత్స్య కార్మికులకు కొత్త పథకాలు పెట్టి ప్రోత్స హిస్తామని హామీ ఇవ్వడం శుభ పరిమాణమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా డైరెక్టర్లు పోతరవేని క్రాంతి కుమార్, అయిలావెని వీరాస్వామి, పెద్దపల్లి సుజాత పోచయ్య, చిట్ల శ్రీనివాస్, తాళ్ళ తిరుపతి, రేళ్ళ కోటయ్య, బోయిరి శ్రీకాంత్, పొలవేని మొండయ్య, మాజీ వైస్ ఎంపీపీ పిట్టల రవి కుమార్ లతో తదితరులు పాల్గొన్నారు. ఇదే విషయంపై. నీలం మధు ముదిరాజ్ ని కూడా కలిసి మత్స్యకారులకు న్యాయం చేసే విధంగా సహాయ సహకారాలు అందించాలని కోరడం జరిగిందని అన్నారు.



## మండల విద్యాధికారికి వినతి పత్రం
### అందజేసి నమధ్యాహ్న భోజన కార్మికులు

ప్రజాగొంతుక,చౌడాపూర్: చౌడాపూర్ పాఠశాలలో నిర్వహించే మధ్యాహ్న భోజన పథకాన్ని స్వచ్ఛంద సంస్థ (అక్షయపాత్ర) లకు ఇవ్వదని చౌడాపూర్ పాఠశాలల మధ్యాహ్న భోజన కార్మికులు దీనిని వ్యతిరేకిస్తూ మండల విద్యాధికారి రాంచందర్ కి సిఐటియు జిల్లా కార్యదర్శి రామకృష్ణ ఆధ్వర్యంలో చౌడపూర్ పాఠశాలల మధ్యాహ్న భోజన కార్మికులు వినతిపత్రం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుంచి విద్యార్థులకు మంచి ఆహారాన్ని అందిస్తున్నాం నెలలు తరబడి పప్పు,గుడ్లు,బిల్లు సరైన సమయంలో రాకున్నా కష్టపడి వంట చేస్తున్నాం.మధ్యాహ్న భోజన పథకాన్ని అక్షయపాత్రకు అప్పగించడం చాలా దుర్మార్గమైన పని మాకు ఉపాధి కరవుతుంది.మా విజ్ఞప్తిని పై అధికారులకు తెలియజేయండి అంటూ మండల విద్యాధికారి రామచందర్ కి వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి రామకృష్ణ,మధ్యాహ్న భోజన కార్మికులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
ఆదివారం 03 ఆగస్టు 2025

## ఆగస్టు 5న 2వ రాష్ట్ర జూనియర్, సబ్ జూనియర్ పారా అథ్లెంటిక్ ఛాంపియన్షిప్...

జిల్లా సంక్షేమ శాఖ అధికారి పి.వేణు గోపాల్ ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం ఆగస్టు 5న హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియం లోని అథ్లెటిక్ గ్రౌండ్ లో 2వ రాష్ట్ర జూనియర్ సబ్ జూనియర్ పారా అథ్లెంటిక్ ఛాంపియన్షిప్ నిర్వహించడం జరుగుతుందని జిల్లా సంక్షేమ శాఖ అధికారి పి.వేణు గోపాల్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ చాంపియన్షిప్ యువ పారా అథ్లెట్లను తమ ప్రతిభను ప్రదర్శించడానికి పోటీ అనుభవాన్ని పొందడానికి విజయవంతమైన క్రీడా కెరియర్ ను నిర్మించుకోవడానికి ఒక వేదికగా ఉపయోగపడుతుందని, ఆసక్తి ఉన్న దివ్యాంగులు పారా అథ్లెటిక్స్ చాంపియన్షిప్ లో పాల్గొనాలని జిల్లా సంక్షేమ శాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## నిధులు రాక... బీటీ రోడ్డు బోల్తా



సమస్యను పరిష్కరించాలని మాజీ సర్పంచులు ముఖ్యమంత్రి సొంత గ్రామానికి కేవలం 12 కిలోమీటర్ల దూరంలోనే వీరన్నపల్లి గ్రామం వీరన్న పల్లి మీదుగా గట్టు ఇప్పలపల్లి వరకు నాలుగు కిలోమీటర్ల రోడ్డు గత ప్రభుత్వంలో సాంక్షన్ అయింది ఇప్పుడన్నా... పట్టించుకోవాల్సిందిగా మాజీ సర్పంచులు విజ్ఞప్తి ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) కల్వకుర్తి ఎమ్మెల్యేకు మాజీ సర్పంచుల వినతి.... దొంగరోడు నుండి వయ వీరన్నపల్లి మీదుగా గట్టు ఇప్పలపల్లి వరకు నాలుగు కిలోమీటర్లు గత ప్రభుత్వంలో ఎస్ డి ఎఫ్ నిధుల నుండి మూడు కోట్ల రూపాయలు బీటీ రోడ్డు కు సాంక్షన్ కావడం జరిగింది కానీ ఇప్పటివరకు ఎలాంటి పనులు కూడా చేపట్టలేదు మీరు గత శాసనసభ ఎన్నికల ప్రచారంలో నేను గెలవగానే వీరన్నపల్లికి బీటీ రోడ్డు వేస్తానని ప్రజలందరి సమక్షంలో చెప్పడం జరిగిందిమిమ్మల్ని కూడా చాలాసార్లు మా గ్రామ పెద్దలతోటి యువకులతోటి మిమ్మల్ని కలిసి విన్నవించుకున్న ఎలాంటి ఫలితం లేదుమా వీరన్న పల్లి గ్రామం రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం మీ సొంత గ్రామమైన ఖానాపూర్ గ్రామానికి కేవలం 6 కిలోమీటర్ల దూరంలోనే ఉందిగత బిఆర్ఎస్ ప్రభుత్వంలో మీరు కూడా ఎమ్మెల్సీగా ఉన్నారు అప్పుడు కూడా చెప్పినారు మీరు వీరన్నపల్లికి బీటీ రోడ్డు సాంక్షన్ అయ్యిందనిమరి వచ్చిన రోడ్డు ఎక్కడ పోయిందో మీరు చెప్పాలి ఎమ్మెల్యే అన్ని గ్రామాలకు రోడ్లు వేస్తున్నారు వచ్చిన రోడ్డు మాత్రం ఎందుకు వేయలేదు దానికి మీరే సమాధానం చెప్పాలి ముఖ్యమంత్రి సొంత గ్రామానికి కేవలం 12 కిలోమీటర్ల దూరంలోనే ఉంది మా వీరన్న పల్లి గ్రామం

## పిల్లలకు తల్లిపాలకు మించిన పౌష్టికాహారం లేదు




ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: చంటి పిల్లలకు తల్లిపాలకు మించిన పౌష్టికాహారం వేరొకటి లేదని ఐసిడిఎస్ ఆర్లగూడెం సెక్టార్ సూపర్వైజర్ రాజేశ్వరి అన్నారు. మండల పరిధిలోని అంజిబాక అంగన్వాడీ కేంద్రంలో శనివారం తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఐసిడిఎస్ ఆధ్వర్యంలో రెండవ రోజు కొనసాగుతున్న తల్లిపాల వారోత్సవాల సందర్భంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించి తల్లిపాల ప్రాముఖ్యత గురించి తెలిపారు. ఈ సందర్భంగా రాజేశ్వరి మాట్లాడుతూ తల్లిపాలలో అనేక పోషకాలు కలిగి బిడ్డలలో రోగనిరోధక శక్తిని పెంచుతాయని తద్వారా బిడ్డలు ఆరోగ్యకరంగా ఉంటారని తెలిపారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో గర్భిణీలకు, బాలింతలకు తల్లిపాల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ కోడి.విజయలక్ష్మి, కొరస. విజయలక్ష్మి, ఏఎన్ఎం లు టి. కరుణ, వీరభద్రమ్మ, పంచాయితీ సెక్రటరీ ఎం. సంధ్య, ఆశ కె. పద్మ ఎఫర్ట్ క్రై ఎన్జీవోస్ సంస్థ సభ్యులు పి. సురేష్, కె. గోపి, టి. మౌనిక తదితరులు పాల్గొన్నారు.



## కేకే 5 గని ప్రమాదంలో మృతి చెందిన కార్మికుని కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్

ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మందమర్రి శనివారం చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ కేకే 5 మైన్లో శుక్రవారం రాత్రి జరిగిన ప్రమాదంలో 32 సంవత్సరాల రామకృష్ణాపూర్ పట్టణానికి చెందిన యువ కార్మికుడు రాసపల్లి శ్రవణ్ కుమార్ చనిపోవడం చాలా బాధాకరం. ఇది పూర్తి స్థాయిలో కార్మికుల భద్రతను గాలికి వదిలేసినటువంటి సింగరేణి యాజమాన్యానిదే బాధ్యత. కేవలం ప్రొడక్షన్ పెరగాలే, లాభాలు అర్జించాలనే ఆలోచన తప్ప ఎక్కడ కూడా కార్మికుల భద్రతకు పెద్దపీట వేయకుండా సింగరేణి యాజమాన్యం, ఈ ప్రభుత్వం కార్మికులు నష్ట పోవడానికి, కార్మికుల అకాల మరణాలకు కారణం అవుతుంది. ఈ 20 నెలల కాంగ్రెస్ పాలనలో కోల్ బెల్ట్ ఏరియాలో చాలా సంఘటనలు ఇటువంటివి జరిగినాయి. ఇప్పటికైనా సింగరేణి యాజమాన్యం, ఈ ప్రభుత్వం మొద్దు నిద్ర వీడి కార్మికుల భద్రతకు పెద్ద పీట వేయాలి. కార్మికుల ప్రాణాలు గాల్లో కలవకుండా వాళ్లను భద్రంగా చూసుకునే పరిస్థితి సింగరేణిలో రావాలని బిఆర్ఎస్ పార్టీ తరపున డిమాండ్ చేశారు

## కలెక్టరేట్ లో ఆధార్ సవరణ, నూతన ఆధార్ కార్డు కోసం ప్రత్యేక క్యాంపు ఏర్పాటు...జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీ హర్ష



ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం ఆగస్టు 5 నుంచి 8 వరకు కలెక్టరేట్ ఆవరణ లో ఆధార్ సవరణ మరియు నూతన ఆధార్ కార్డు కోసం ప్రత్యేక క్యాంపు ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీ హర్ష శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రత్యేక క్యాంపులో నూతన ఆధార్ కార్డు ఎన్ రోల్ మెంట్ ఉచితంగా జరుగుతుందని అన్నారు. బయోమెట్రిక్ అప్ డేషన్ (ఫింగర్ ప్రింట్,ఐరిస్, ఫోటో) చేయడానికి 100 రూపాయల రుసుం మరియు డేమోగ్రాఫిక్ అప్ డేషన్ బయోమెట్రిక్ అప్ డేట్ తో కలిసి చేస్తే ఉచితంగా ఉంటుందని, ప్రత్యేకంగా డేమోగ్రాఫిక్ అప్ డేషన్(అడ్రస్,మొబైల్ నెంబర్, డేట్ ఆఫ్ బర్త్, పేరు...) 50 రూపాయల రుసుము చెల్లించాలని కలెక్టర్ తెలిపారు. నూతనంగా ఆధార్ కార్డు పొందేందుకు కావాల్సిన ధృవ పత్రములు మీసేవ ద్వారా అడ్రస్ తో జారీ చేయబడిన బర్త్ సర్టిఫికెట్ , తల్లి లేదా తండ్రి అప్ డేట్ చేసిన ఆధార్ కార్డు మరియు ఆధార్ కార్డులో అడ్రస్ మార్పు కోసం ఓటర్ ఐడి లేదా పాస్ పోర్ట్ లేదా నివాస సర్టిఫికెట్, బ్యాంకు పుస్తకం/ పోస్టల్ బుక్ తో సహా అటెస్టడ్ దరఖాస్తు ఫారం ఉండాలని, ఆధార్ కార్డు లో పేరు అక్షరాల సవరణ,పొరపాట్ల సవరణకు ఓటర్ ఐడి లేదా పాస్ పోర్ట్ లేదా పాన్ కార్డు లేదా ఎస్.ఎస్.సి మార్కుల మెమో లేదా డ్రైవింగ్ లైసెన్స్ లేదా మైనర్ ఐతే బర్త్ సర్టిఫికెట్ ఉండాలని, పెళ్లి తర్వాత పేరు మార్పు కోసం సబ్ రిజిస్టర్ జారీ చేసిన మ్యారేజ్ సర్టిఫికెట్ , పెళ్లి ఫోటో, ఇతర గుర్తింపు కార్డులు ఉండాలని, పూర్తిగా పేరు మార్పు కోసం గెజిట్ (%+ఘఓవ్వ%) చేసి ఉండాలని,ఆధార్ కార్డు లో డేట్ అఫ్ బర్త్ కరెక్షన్ కోసం బర్త్ సర్టిఫికెట్ , 21 సంవత్సరాల పైబడిన వారికి ఫోటో తో కూడిన మార్కుల మెమో లేదా ఇండియన్ పాస్ పోర్ట్ ఉండాలని అన్నారు. ఆధార్ కార్డు లో సవరణలు లేదా కొత్త ఆధార్ కార్డు దరఖాస్తు కొరకు తమ ఒరిజినల్ ధృవ పత్రములు తప్పనిసరిగా తీసుకొని రావాలని,కలెక్టరేట్ లో ఏర్పాటు చేసే ఆధార్ సవరణ మరియు నూతన ఆధార్ కార్డు ను ప్రజలు, ఉద్యోగులు వినియోగించుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



## కేదార్ నాథ్ పుట్టినరోజు వేడుకలో సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

బాలుడిని ఆశీర్వదించి శుభాకాంక్షలు ప్రజా గొంతుక/కల్వకుర్తి మైసిగండిలోని ఏఎస్ బ్యాంకెట్ హాల్లో కల్వకుర్తి మండలం తర్నికల్ తండాకు చెందిన మూడవత్ వసురాం నాయక్ కుమారుడు కేదార్ నాథ్ పుట్టినరోజు వేడుక ఉత్సాహంగా జరిగింది. ఈ వేడుకకు ఐక్యత ఫౌండేషన్ అధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు, టాస్క్ సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి హాజరై, బాలుడిని ఆశీర్వదించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులతో మాట్లాడి, బాలుడి భవిష్యత్తు ??వలంగా ఉండాలని కోరుకున్నారు. కార్యక్రమంలో ఐక్యత ఫౌండేషన్ సభ్యులు నరేందర్ గౌడ్, కొండల్ యాదవ్, రమేష్ నాయక్, యాదయ్య, శ్రీపతి, శేఖర్, రవి, శ్రీను, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## అవాలతో పింగళి వెంకయ్య అద్భుత చిత్రం




-రామకోటి రామరాజు గజ్వేల్ ఆగస్టు 02 ( ప్రజా గొంతుక ) భారత జాతీయ పతాక రూపకర్త స్వాతంత్ర సమరయోధుడు పింగళి వెంకయ్య చిత్రాన్ని అవాలతో అద్భుతంగా చిత్రించి రామకోటి కార్యాలయంలో ఆవిష్కరించి ఘన నివాళులు అర్పించిన సిద్దిపేట జిల్లా గజ్వేల్ కు పట్టణానికి చెందిన శ్రీరామకోటి. భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.... జాతీయ జెండా రూపకల్పనతో ప్రజల్లో దేశభక్తిని, జాతీయ భావాన్ని రగిలించి, తెలుగు వారి ఖ్యాతిని దేశవ్యాప్తంగా చాటరన్నారు. జాతీయోద్యమంలో కీలక పాత్ర వహించిన ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు పింగళి వెంకయ్య అని అన్నారు.

## ఓపెన్ స్కూల్లో పదవ తరగతి,ఇంటర్మీడియట్ అడ్మిషన్లకి గడువు పొడిగింపు.



మద్దూరు::(ప్రజాగొంతుక,ప్రతినిది.బాలకృష్ణ) ఆగస్ట్:02: సిద్దిపేట జిల్లా, మద్దూరు మండలం, రేబర్తి గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, ఓపెన్ స్కూల్ సొసైటీ నందు పదవ తరగతి మరియు ఇంటర్మీడియట్ అడ్మిషన్లకై జూలై 31వ తారీకు వరకు ఉన్న గడువును ఈనెల 18వ తారీకు వరకు ఎలాంటి అపరాధ రుసుము లేకుండా ప్రభుత్వం గడువును పెంచింది. ఇందుమూలంగా కోఆర్డినేటర్ జి వరదరాజు, అసిస్టెంట్ కోఆర్డినేటర్ బాకీ చంద్ర బాను, ఎటువంటి అపరాధ రుసుము లేకుండా అడ్మిషన్లు తీసుకోబడునని తెలియజేశారు. కాబట్టి ఆసక్తి కలిగినటువంటి 14 సంవత్సరాలు నిండిన వయోజనులందరూ అడ్మిషన్ తీసుకోవాలని, అదేవిధంగా బడి చదువులను మధ్యలో మానేసినటువంటి వారు, ఉద్యోగంలో ప్రమోషన్ పొందాలనుకునేవారు, గృహిణులకు చక్కనైన అవకాశం, అని వారు తెలియజేశారు. ఓపెన్ స్కూల్లో ఇటువంటి అవకాశం చదువుకునే వారికి అత్యద్భుతమైనదని దీనిని సద్వినియోగం చేసుకోవాలని వారు తెలియజేశారు. అడ్మిషన్లకై వచ్చేవారు ఈనెల 18వ తారీకు వరకు ఎలాంటి అపరాధ రుసుము లేకుండా అడ్మిషన్లు తీసుకోవచ్చునని, ఆగస్టు 19వ తారీఖు నుండి 31వ తారీకు వరకు అపరాధ రుసుముతో అడ్మిషన్లు తీసుకొనబడునని, ఇట్టి విషయాన్ని అభ్యాసకులు గుర్తించగలరు కావున అపరాధ రుసుము చెల్లించకుండా ఆగస్టు 18 వరకు అడ్మిషన్లు తీసుకోవాల్సిందిగా వారు కోరారు. అదేవిధంగా ఓపెన్ స్కూల్లో పదవ తరగతి మరియు ఇంటర్మీడియట్ పూర్తి చేసుకునేటువంటి అవకాశం ఓపెన్ స్కూల్ సొసైటీ కల్పించినందుకు ఇట్టి అవకాశాన్ని అందరూ వినియోగించుకోవాలని మిగతా వివరాలకు ఈ క్రింది మొబైల్ నంబర్లను సంప్రదించగలరని తెలియజేశారు. 9948250886. 9573101312.

## పోత్కపల్లి పాఠశాలను సందర్శించిన ఎంఈఓ రమేష్





ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం ఓదెల మండలంలోని పోత్కపల్లి ప్రాథమిక పాఠశాల(బాలికలు) మరియు ప్రాథమికోన్నత పాఠశాల మడకను శనివారం మండల ఎంఈఓ వై. రమేష్ సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,, పాఠశాలల్లో నిర్వహించబడుతున్న ఎఫ్.ఎల్.ఎన్. మరియు ఎల్.ఐ.పి. కార్యక్రమాల నిర్వహణ పై ఉపాధ్యాయుల పనితీరును పాఠశాలలోని రికార్డులు రిజిస్టర్లు పరిశీలించామని రెండు పాఠశాలల్లో ఉపాధ్యాయులకు తగిన సూచనలు అందించామని వెనకబడిన విద్యార్థుల పైన ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని శ్రద్ధ పెట్టి పాఠాలు బోధించి, విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేసి, తీర్చిదిద్దాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఆర్పి తిరుపతి మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రైవేటు ఉపాధ్యాయుడికి కొవ్వొత్తులతో నివాళి



ప్రజా గొంతుక న్యూస్,ఆగష్టు(02) సూర్యాపేట: వివిధ పాఠశాలల్లో, కళాశాలల్లో ప్రైవేట్ ఆధ్యాపకుడిగా పనిచేసి గత శుక్రవారం రాత్రి మరణించిన సీనియర్ ఫిజిక్స్ అధ్యాపకులు పిండి తిరుమలేష్ మృతికి సంతాప సూచకంగా స్థానిక తెలంగాణ తల్లి విగ్రహం వద్ద తెలంగాణ ప్రైవేట్ ఉపాధ్యాయ సంఘం జిల్లా మరియు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో క్రొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఇట్టి ర్యాలీలో తెలంగాణ ప్రైవేట్ ఉపాధ్యాయ సంఘం సూర్యాపేట జిల్లా కమిటీ అధ్యక్షులు పిల్లలమర్రి కలింగం, పట్టణ అధ్యక్షుడు కంచి వెంకన్న, గౌరవ సలహాదారుడు జానయ్య, ప్రధాన కార్యదర్శి బొమ్మకంటి ఉపేందర్, ఉపాధ్యక్షులు రాజశేఖర్, మహేష్ యాదవ్, జిల్లా ట్రెజరర్ బాలకృష్ణ, సహాయ కార్యదర్శి లక్ష్మణ్, కార్యవర్గ సభ్యులు రాపర్తి నాగరాజు, గాజుల లక్ష్మణ్ తెలంగాణ ప్రైవేట్ ఉపాధ్యాయ సంఘం పట్టణ కమిటీ (%వ్రాఖూ%) ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు, లింగయ్య, ప్రధాన కార్యదర్శి ఇటికల సైదులు, సంయుక్త కార్యదర్శి గురుమూర్తి, కోశాధికారి నాగులు, సహాయ కార్యదర్శి సుధాకర్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు మందుల వెంకన్న, జనార్ధన చారి ఉపాధ్యాయులు మల్లికార్జున్ గోపి హాఫీజ్ మొదలగు వారు పాల్గొన్నారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# నూతన రేషన్ కార్డుల పంపిణీ, మహిళా శక్తి సంబరాలు కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు.

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం










పేద ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా రాష్ట్రంలో ప్రభుత్వ పాలన సాగుతోందని రాష్ట్ర ఐ.టి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖా మంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కోరారు. శనివారం మంథని ప్రాంతంలో రాష్ట్ర మంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తో కలిసి ఆర్.ఆర్ గార్డెన్స్ లో నిర్వహించిన నూతన రేషన్ కార్డుల పంపిణీ, మహిళా శక్తి సంబరాలు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ,అర్హులైన పేద ప్రజలకు రేషన్ కార్డుల జారీ చేయాలని ప్రతిపక్షంలో అనేక సందర్భాలలో ధర్నాలు చేసినప్పటికీ గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని అన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం అర్హులకు నూతన రేషన్ కార్డులతో పాటు 50 నుంచి 60 రూపాయల విలువ చేసే సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని అన్నారు. రేషన్ ద్వారా దొడ్డు బియ్యం సరఫరా చేయడం ద్వారా రీసైక్లింగ్ గురై అక్రమార్కులు మాత్రమే బాగు పడ్డారని, నేడు సన్న బియ్యం సరఫరా పేద ప్రజలకు ఉపయోగ పడుతుందని అన్నారు. ప్రతి కుటుంబానికి సగటున నెలకు 1200 రూపాయల విలువ గల బియ్యం ఉచితంగా పంపిణీ చేస్తున్నామని అన్నారు. రేషన్ డీలర్లు బియ్యం పంపిణీ కార్యక్రమం సక్రమంగా చేయాలని అన్నారు. పేద ప్రజలకు నాణ్యమైన విద్య అందించడం కోసం పెద్ద ఎత్తున ఆదర్శ పాఠశాలలను మన హయాంలో ఏర్పాటు చేశామని మంత్రి గుర్తు చేశారు. వేములవాడ రాజన్న, కాళేశ్వరం ముక్తేశ్వర స్వామి, సమక్క సారలమ్మ జాతర వెళ్లడానికి, రాష్ట్రంలో ఎక్కడికైనా మహిళలు ఉచితంగా ప్రయాణం చేసేందుకు ఆర్టీసీ బస్సుల్లో ప్రభుత్వం సౌకర్యం కల్పించిందని అన్నారు. ఆర్టీసీ బస్సులు ఉచితంగా ప్రయాణించే మహిళలకు ఇప్పటి వరకు 200 కోట్ల పైగా జీరో టికెట్లు జారీ చేసి 6680 కోట్ల రూపాయలు మహిళల తరపున ప్రభుత్వం చెల్లించిందని అన్నారు. పేద ప్రజల కుటుంబాలకు నెలకు 200 యూనిట్ల విద్యుత్ ఉచితంగా సరఫరా చేస్తున్నామని అన్నారు. మహిళలకు వడ్డీ లేని రుణాల పథకం డబ్బులను గత ప్రభుత్వం జమ చేయ లేదని మంత్రి విమర్శించారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాల కార్యక్రమం మళ్ళీ ప్రారంభించామని అన్నారు. మహిళలు వ్యాపార రంగంలో అభివృద్ధి చెందేందుకు ప్రత్యేకంగా ఇండస్ట్రియల్ పార్క్ మహిళల కోసం ఏర్పాటు చేస్తున్నామని మంత్రి తెలిపారు. మహిళలకు వ్యాపార నైపుణ్యాలలో శిక్షణ అందించేందుకు వీ-హబ్ ఉప కేంద్రం పెద్దపెల్లి జిల్లాలో ఏర్పాటు చేస్తామని మంత్రి తెలిపారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం కింద డైయిరీ, పౌల్ట్రీ ఫార్మ్ ఏర్పాటు చేసుకునేందుకు ప్రణాళికలు తయారు చేయాలని అన్నారు. మహిళలకు మంథని లో కుట్టు మిషన్ శిక్షణ అందిస్తున్నామని, రాబోయే కాలంలో కొన్ని కంపెనీలను ఇక్కడ ఏర్పాటు ప్రతిపాదనలు ఆలోచిస్తున్నామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వస్తువుల కల్పన పనులను అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా చేపట్టామని అన్నారు. రైతు సోదరులకు ఒకే సంవత్సరంలో 21 వేల కోట్ల రూపాయల ఖర్చు చేసి 2 లక్షల రుణ మాఫీ పూర్తి చేశామని అన్నారు. 9 రోజుల వ్యవధిలో 9 వేల కోట్ల రైతు భరోసా సోమ్ము విడుదల చేశామని అన్నారు. ఆరోగ్య శ్రీ పరిమితి 10 లక్షలకు పెంచామని, మొదటి సంవత్సరంలో 60 వేల నిరుద్యోగ యువతకు ప్రభుత్వ నియామక పత్రాలు పంపిణీ చేశామని అన్నారు. ప్రైవేట్ రంగంలో యువతకు ఉపాధి కల్పించాలని గతంలో ఎన్నడు లేని విధంగా భారీ ఎత్తున పెట్టుబడులను ఆకర్షించడం జరిగిందని అన్నారు. ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నామని అన్నారు. మంథని నియోజకవర్గ పరిధిలో మొదటి దశలో 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నామని అన్నారు. చివరి లబ్ధిదారుడి వరకు ఇల్లు చేరేలా ఇందిరమ్మ ఇండ్ల పథకం కొనసాగుతుందని, ప్రతి సంవత్సరం నూతనంగా ఇండ్లు మంజూరు చేస్తామని ప్రజలు ఎవరూ ఆందోళన చెందవద్దని మంత్రి తెలిపారు. ఇండ్ల స్థలాలు లేని నిరు పేదలకు ప్రభుత్వ భూములను కేటాయించి ఇందిరమ్మ ఇండ్లు కట్టించే సంకల్పం చేస్తున్నామని అన్నారు. అడవి సోమన పల్లి లో 200 కోట్లు ఖర్చు చేసి కార్పొరేట్ స్థాయికి దీటుగా ఉండేలా ఇండియా సమీకృత గురుకుల పాఠశాల నిర్మాణం చేస్తున్నామని అన్నారు. గురుకులాల్లో చదివే పిల్లలకు 40 శాతం డైట్ చార్జీలు పెంచామని అన్నారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, గత 20 నెలల కాలంలో ప్రభుత్వం అన్ని రంగాలలో మహిళలకు ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. ప్రభుత్వం మహిళలకు అందించిన ప్రాధాన్యత పై సంబరాలు చేసుకుంటూ భవిష్యత్తులో మహిళల అభ్యున్నతికి ప్రణాళికలు సిద్ధం చేసుకోవడానికి మహిళా శక్తి సంబరాలు జరుపుకుంటున్నామని అన్నారు. జిల్లాలో నూతనంగా మంజూరు చేసిన రేషన్ కార్డుల ద్వారా 25 వేల పైగా ప్రజలకు లబ్ధి పొందనున్నారని తెలిపారు. రేషన్ కార్డు జారీ నిరంతర ప్రక్రియ గా కొనసాగుతుందని, ప్రజలు నేరుగా ప్రజా పాలన కేంద్రాలు, మీ సేవా సెంటర్ల ద్వారా దరఖాస్తు చేసుకుంటే విచారించి అర్హులకు రేషన్ కార్డులు జారీ చేస్తామని అన్నారు. అనంతరం మంత్రి శ్రీధర్ బాబు రామగిరి, మంథని, ముత్తారం, కమాన్ పూర్ మండలాలకు చెందిన 2389 స్వశక్తి మహిళా సంఘాలకు 2 కోట్ల 37 లక్షల వడ్డీ రాయితీ చెక్కు, సహజంగా మరణించిన 17 మంది సంఘ సభ్యులకు 14 లక్షల 66 వేల 344 రూపాయల లోన్ బీమా చెక్కు, ప్రమాదవశాత్తు మరణించిన ఒక మహిళా సంఘ సభ్యురాలి కుటుంబానికి 10 లక్షల రూపాయల ప్రమాద బీమా చెక్కు, 385 శివశక్తి మహిళా సంఘాలకు 30 కోట్ల రూపాయల బ్యాంకు లింకేజీ రుణాల చెక్కులను మంత్రి పంపిణీ చేశారు. క్రిస్టియన్ కార్పొరేషన్ ద్వారా మూడు కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. అంతకుముందు మంథని పట్టణం లో పెట్రోల్ బంక్ ఏరియా ,పెద్దపల్లి రోడ్డు, గోదావరిఖని రోడ్డులో 6 కోట్ల 70 లక్షల రూపాయలతో నెలకొల్పిన సెంట్రల్ లైటింగ్ వ్యవస్థను, రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలో 2 కోట్ల 60 లక్షల రూపాయల నిధులతో కల్వచర్ల నుంచి లోంక కేశారం వరకు నిర్మించిన సిసి రోడ్డు ను మంత్రి ప్రారంభించారు. మంథని ఎంపీడీవో కార్యాలయం వద్ద మంథని పట్టణంలో 20 కోట్ల 50 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించే 410 ఇందిరమ్మ ఇండ్ల పైలాన్, 7 గ్రామాలలో కోటి 40 లక్షలతో నిర్మించే గ్రామపంచాయతీ భవనాలకు, ఎక్లాస్పూర్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2 కోట్ల 70 లక్షలతో నూతనంగా నిర్మించబోతున్న బాయ్స్ హాస్టల్ భవనానికి మంత్రి శ్రీధర్ బాబు శంకుస్థాపన చేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో సింగరేణి సిఎస్ఆర్ నిధుల కింద పదో తరగతి విద్యార్థులకు ఉపయోగపడే క్యూఆర్ కోడ్ పుస్తకాలు పంపిణీ చేసారు. అటవీశాఖ%డ% మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వనమహోత్సవం కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి.వేణు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ నన్నయ గౌడ్, ఆర్.డి.ఓ. సురేష్, తహసిల్దార్, ఎంపిడిఓ, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమ్మ తల్లి బోనాల జాతర

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగవరం గ్రామంలో ముదిరాజుల ఆధ్వర్యంలో శ్రీశ్రీ పెద్దమ్మ తల్లికి బోనాల జాతర నిర్వహించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో ముదిరాజ్ మహిళా మణులు అధిక సంఖ్యలో పాల్గొని బోనాల కార్యక్రమాన్ని నిర్వహించారు.పెద్ద ఎత్తున గ్రామంలోని ప్రధాన విడుదల గుండా గ్రామపంచాయతీ బొడ్రాయి దగ్గర ప్రదక్షణాలు చేసి అక్కడి నుండి గ్రామ చెరువు కట్ట పై నూతనంగా నిర్మించిన శ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయంలో బోనాలను సమర్పించడం జరిగినది.అదేవిధంగా నూతనంగా నిర్మించిన గంగమ్మ తల్లి దేవాలయంలో బోనాలను సమర్పించడం జరిగినది.ఈ యొక్క బోనాల కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మ వారి ఆశీస్సులు పొందారు.దేవాలయ కమిటీ వారు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశారు.వచ్చిన భక్తులు అమ్మవారి దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.ఈ యొక్క కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ జిన్నమోని రామకృష్ణ మత్స్య సహకార సంఘం అధ్యక్షులు గట్టు పెద్ద రామచంద్రం మాజీ అధ్యక్షులు గట్టు సుధాకర్ మాజీ ప్రధాన కార్యదర్శి గట్టు మల్లేష్ దేవాలయ ఉపాధ్యక్షులు గట్టు సత్యనారాయణ ప్రధాన కార్యదర్శి గట్టు పెద్ద వెంకటేశం గట్టు లింగస్వామి చింతల పరమేష్ గట్టు రవి కానుగు జంగయ్య ఏదుల చంద్రయ్య చింతల నరసింహ కానుగు యాదయ్య గట్టు యాదగిరి జిన్నమోని గణేష్ గట్టు ఎల్లయ్య గట్టు శ్రీను గట్టు ముత్తయ్య గట్టు వీరేష్ గట్టు రమేష్ గట్టు ప్రశాంత్ గట్టు నాగరాజు గట్టు సాయి సుందర్ గట్టు శివకుమార్ జిన్నమోని శివకుమార్ చింతల గణేష్ గట్టు శేఖర్ అశోక్ గట్టు నాగరాజు గట్టు శంకర్ గట్టు వెంకటేశం గట్టు వంశీ గట్టు రామచంద్రం గట్టు ఎల్లయ్య గట్టు లింగస్వామి తదితరులు పాల్గొన్నారు

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో పండ్ల పంపిణీ

ప్రజా గొంతుక//హత్నూర ఆగస్టు02// హత్నూర మండలం దౌల్తాబాద్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం మహా న్యూస్ చానల్ చైర్మన్ వంశీ కృష్ణ జన్మదినం సందర్భంగా పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వంశీ కృష్ణ మహా న్యూస్ చానల్ చైర్మన్ నిండు నూరేళ్ళు చల్లగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు రిపోటర్లు ఉన్నారు.



# శ్రావణ దృశ్య ప్రత్యక్ష ప్రసారం

పోత్కపల్లి రైతు వేదికలో ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం ఓదెల మండలం పొత్కపల్లిలోని రైతు వేదికలో పీఎం కిసాన్ 20 విడత నిధుల కార్యక్రమం ఏఈఓ మౌనిక ఆధ్వర్యంలో శనివారం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఉత్తర ప్రదేశ్ లోని వారణాసి నుండి దేశవ్యాప్తంగా 20 వ విడత నిధులు విడుదల చేస్తున్న సందర్భంగా శ్రావణ దృశ్య ప్రత్యక్ష ప్రసారం రైతు వేదికల నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి పోత్కపల్లి గ్రామ రైతులు. నాయకులు పుల్లూరి పృథ్వీరాజ్ రెడ్డి శంకర్. భూషణవేణి సత్యనారాయణ,మెడగొని రమేష్,శనిగారపు,రవీందర్. గొడుగు బిక్షపతి, పిట్టల అంజయ్య అనిల్ తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు   చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
ఆదివారం 03 ఆగస్టు 2025

# విద్య, వైద్య రంగాల బలోపేతానికి ప్రభుత్వం చర్యలు రాష్ట్ర కార్మిక, ఉపాధి, గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకట స్వామి

**ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్**





మంచిర్యాల జిల్లా శనివారం రాష్ట్రంలో విద్య, వైద్య రంగాలను బలోపేతం చేసి అన్ని ప్రభుత్వ పాఠశాలలలో సకల సదుపాయాలతో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను అభివృద్ధి చేసి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి, గనుల శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. శనివారం జిల్లాలోని మందమర్రి మండలం రామకృష్ణాపూర్లోని కాకతీయ కాలనీలో ఆధునీకరించిన మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల భవనాన్ని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, డి.సి.పి. ఎ. భాస్కర్, జిల్లా విద్యాధికారి ఎస్.యాదయ్య లతో కలిసి ప్రారంభించి విద్యార్థులకు బ్యాగులు, పుస్తకాలు అందించిన అనంతరం పాఠశాల ఆవరణలో వన మహోత్సవం -2025 కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన రేషన్కార్డుల పంపిణీ కార్యక్రమంలో మండల తహశీల్దార్ సతీష్ కుమార్, క్యాతన్పల్లి మున్సిపల్ కమీషనర్ రాజు లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ మనిషి జీవితంలో విద్యకు ఎంతో ప్రాముఖ్యత ఉందని, ప్రతి ఒక్కరు చదువుకోవాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలో త్రాగునీరు, విద్యుత్, మూత్రశాలలు ఇతర సదుపాయాలు కల్పించి నిష్ణాతులైన ఉపాధ్యాయులను నియమించి నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని తెలిపారు. విద్యా రంగ అభివృద్ధిలో భాగంగా రాష్ట్రంలోని ఒక్కొక్క నియోజకవర్గంలో 200 కోట్ల రూపాయలతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, చెన్నూర్ నియోజకవర్గ పరిధిలోని సోమనపల్లిలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ను ఏర్పాటు చేయం జరిగిందని తెలిపారు. అర్హులైన నిరుపేదలకు గూడు కల్పించాలని ఉద్దేశంతో ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని, సొంత స్థలం కలిగి ఉండి అర్హత గల వారికి ఇందిరమ్మ ఇండ్ల పథకం వర్తింపజేసి ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గానికి 3 వేల 500 ఇండ్ల చొప్పున రాష్ట్ర వ్యాప్తంగా 4 లక్షల 50 వేల ఇండ్లు అందించడం జరుగుతుందని, ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి ప్రభుత్వం ఉచితంగా ఇసుకను అందిస్తుందని తెలిపారు. మహిళలకు మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం జరిగిందని, ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని ఏ ప్రాంతానికైనా మహిళలు ఉచితంగా ప్రయాణించే సౌకర్యం కల్పించామని తెలిపారు. ఆరోగ్యశ్రీ పథకంలో 5 లక్షల రూపాయల పరిమితిని 10 లక్షల రూపాయలకు పెంచడంతో మరిన్ని రకముల వైద్య సేవలను అందించడం జరుగుతుందని తెలిపారు. అర్హులైన లబ్దిదారులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకే రాయితీ గ్యాస్ సిలిండర్, ప్రజా పంపిణీ వ్యవస్థలో చౌక ధరల దుకాణాల ద్వారా తెల్ల రేషన్ కార్డుదారులందరికీ 3 నెలలకు సరిపడా సన్నబియ్యం ను ఉచితంగా అందించడం జరిగిందని తెలిపారు. రైతు భరోసా పథకం ద్వారా రైతుల ఖాతాలలో 9 రోజులలో 9 వేల కోట్ల రూపాయలు జమచేసి పెట్టుబడి సాయం అందించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో వెనుకబడిన తరగతుల వసతి గృహం, పలు పాఠశాలలలో భోజనశాల, వంట శాల ఏర్పాటు కొరకు అందిన ప్రతిపాదనలు పరిశీలించి త్వరలోనే అనుమతించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం విద్య, వైద్య రంగాలపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని, జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలలో ప్రస్తుతం 70 శాతం మంది విద్యార్థులు తరగతులకు హాజరవుతున్నారని, విద్యార్థుల హాజరు శాతాన్ని 100 శాతానికి పెంపొందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రతి సంవత్సరం 3 వేల నుండి 3 వేల 500 మంది విద్యార్థులు పాఠశాలలలో చేరుతుండగా, ఈ విద్యా సంవత్సరంలో 7 వేల మంది పిల్లలు జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలలో చేరారని తెలిపారు. ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేస్తూ విద్యార్థులకు అవసరమైన సకల సదుపాయాలను కల్పించిందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపడుతున్నామని, ప్రభుత్వ పాఠశాలల ద్వారా నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులు, సామాజిక, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉప కేంద్రాల ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని, అవసరమైన మందులను అందుబాటులో ఉంచడంతో పాటు ఆసుపత్రులలో పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని తెలిపారు. రేషన్కార్డుల కొరకు అందిన 3 వేల 967 దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హత కలిగిన 3 వేల 220 దరఖాస్తులను ఆమోదించడం జరిగిందని తెలిపారు. అనంతరం అర్హత గల లబ్దిదారులకు రేషన్కార్డుల మంజూరు పత్రాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమాలలో సంబంధిత శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

## కనగర్తి పాఠశాల విద్యార్థుల పథకాల పంట



ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం సుల్తానాబాద్ జూనియర్ కాలేజీ గ్రౌండ్ వేదికగా జరిగిన జావెలిన్ త్రో జిల్లా స్థాయి పోటీల్లో ఓదెల మండలం దాసరి పద్మా హన్మయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కనగర్తి జే గ్రామానికి చెందిన విద్యార్థులు ఉత్తమ ప్రతిభ తో 5 బంగారు పతకాలు3 వెండి పథకాలు4 కాంస్య పథకాలతో విజయం సాధించారు. మొత్తంగా 12 పథకాలు సాధించి జిల్లా స్థాయిలో కనగర్తి పాఠశాల ను అగ్రస్థానం లో నిలబెట్టారు. పథకాలు సాధించిన విద్యార్థులకు ఓదెల ఎంఈఓ వై. రమేష్ , పాఠశాల సిబ్బంది, గ్రామ ప్రజా ప్రతినిధులు విద్యార్థుల తల్లి దండ్రులు శుభాకాంక్షలు తెలిపారు. పథకాలు సాధించిన విద్యార్థుల వివరాలు ఇలా ఉన్నాయి12 సంవత్సరాలలోపు బాలికల విభాగంలో దామ జయ శ్రీ గోల్డ్ మెడల్ ,దొడ్డి శ్రీ వర్షిణి బ్రాంజ్ మెడల్ , బాలుర విభాగంలో నేతం శశాంత్ సిల్వర్ మెడల్,రావుల కార్తీక్ బ్రాంజ్ మెడల్ సాధించారు. 14 సంవత్సరాల లోపు బాలుర విభాగంలో ఎం. అజయ్ కుమార్ సిల్వర్ మెడల్, వోల్లాల దుర్గా ప్రసాద్ బ్రాంజ్ మెడల్, బాలికల విభాగంలో కలిపాక అక్షర బ్రాంజ్ మెడల్ గెలుపొందారు. 16 సంవత్సరాల లోపు బాలికల విభాగంలో పేర్క కీర్తన గోల్డ్ మెడల్, బాలుర విభాగంలో సైండ్ల శివ మణి గోల్డ్ మెడల్,ఒళ్ళే అక్షయ్ కార్తి సిల్వర్ మెడల్ అందుకున్నారు. 18 సంవత్సరాల లోపు బాలుర విభాగంలో తూడి శివకుమార్ గోల్డ్ మెడల్ సాధించగా బాలికల విభాగంలోవేల్పుల అక్షయ గోల్డ్ మెడల్ తో విజయం సాధించారు. అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి కనగర్తి పాఠశాల విద్యార్థులు సాధించిన విజయం పట్ల గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తూ రాష్ట్రస్థాయిలో సైతం విజయం సాధించి గ్రామం పేరు నిలబెట్టాలని ఆకాంక్షించారు.

## అవయవ శరీర నేత్ర దానాలపై అవగాహన సదస్సు...



ప్రజా గొంతుక ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం 15వ జాతీయ అవయవ దాన దినోత్సవం ఆగష్టు 3 రోజును పురస్కరించుకుని, శనివారం కరీంనగర్ లోని ఎస్ ఆర్ ఆర్ డిగ్రీ పిజి కళాశాలలో సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో,వైస్ ప్రిన్సిపాల్ తాళ్ళపల్లి రాజయ్య అధ్యక్షతన,అవయవ శరీర నేత్ర దానాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్, జాతీయ కార్యదర్శి డాక్టర్ మేరుగు భీష్మాచారి, కరీంనగర్ జిల్లా కన్వీనర్ కనకయ్య నేత్ర అవయవ శరీర దానాలపై అవగాహన కల్పించడం జరిగింది ఈ సందర్భంగా సదాశయ ఫౌండేషన్ కరపత్రాలను వైస్ ప్రిన్సిపాల్ తాళ్ళపల్లి రాజయ్య, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ , అసిస్టెంట్ ప్రొఫెసర్లు పడాల తిరుపతి , అర్జున్,రాజేశం,బూర్గుల వెంకటేశ్వర్లు,సోమ నర్సయ్య, కనపర్తి సుధాకర్ ఆవిష్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు క్యాతం మల్లేశం,క్యాతం వెంకటేశ్వర్లు, తిరునగరి వాసుదేవ్ కుమార్ పాల్గొన్నారు. ఇంత ఉపయోగకరమైన కార్యక్రమం నిర్వహించిన సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులకు వైస్ ప్రిన్సిపాల్ తాళ్ళపల్లి రాజయ్య అభినందనలు తెలిపారు. ఇంత మంచి అవకాశం సదాశయ ఫౌండేషన్ కు కల్పించిన ఎస్ఆర్ఆర్ కాలేజీ ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లకు సదాశయ ఫౌండేషన్ కరీంనగర్ ఉమ్మడి జిల్లా సలహాదారులు తాడూరి కరుణాకర్ ధన్యవాదాలు తెలిపారు.



## కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ జర్నలిస్టు యూనియన్ ( టీజేయు)

ప్రజా గొంతుక జనగామ ఆగస్టు02: శనివారం రోజున జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ జన్మదినం పురస్కరించుకొని తెలంగాణ జర్నలిస్టు యూనియన్ (టీజేయు) జనగామ జిల్లా అధ్యక్షుడు భూస రమేష్ ఆధ్వర్యంలో తెలంగాణ జర్నలిస్టు యూనియన్ కలెక్టర్ కు శాలువతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్టు యూనియన్ ప్రధాన కార్యదర్శి మంచి కట్ల రాజేష్ వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభం రమేష్ యాదవ్ కోశాధికారి నవీన్ చారి సహాయ కార్యదర్శి అప్రోజు కిషన్ మరియు యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

## పీఎం కిసాన్ నిధులు విడుదల



ప్రజాగొంతుక (పాపన్నపేట,ఆగస్ట్ 2)పీఎం కిసాన్ సమ్మాన్ నిధి నుండి 9.7 కోట్ల మంది రైతులకు 20 వ విడత నిధులు రూ. 20.500 కోట్లు విడుదలయ్యాయని మండల వ్యవసాయ అధికారి నాగమాధురి తెలిపారు. శనివారం పొడ్చన్ పల్లి రైతు వేదికలో జరిగిన పీఎం లైవ్ కార్యక్రమాన్ని రైతులతో కలిసి ఆమె వీక్షించి మాట్లాడారు. దీని ద్వారా రైతులకు ఏటా ఒక్కో విడత రూ. 2 వేల చొప్పున 3 విడతల్లో రూ. 6 వేల సాయం అందుతుందన్నారు. మండల లోని పలు రైతు వేదికలలో ఈకార్యక్రమం జరుగగా వ్యవసాయ విస్తరణ అధికారులు నాగరాజు,అసిఫ్, అభిలాష్,జనార్దన్,రజిత, రైతులు పాల్గొన్నారు .

## కుబేర యూనిటీకి సన్మానం



ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం ఓదెల మండల కేంద్రంలో రంగుల దుకాణం సెంటర్ లో పద్మశాలి సంఘం అధ్యక్షులు డాక్టర్ ఇప్పనపల్లి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కుబేర కవర్ సాంగ్ యూట్యూబ్ ఛానల్ లో ప్రజాధరణ పొందినందుకు గాను పాట లో నటించిన కడవేర్గుల రమేష్, చైల్డ్ ఆర్టిస్ట్ అభిజిత్,సాంగ్ నిర్మాత, ఎడిటర్ శ్రీరామోజు శ్రీనివాస్ , డి ఓ పి తోట శ్రీనివాసు ల కు శనివారం శుభాకాంక్షలు తెలియజేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టైలర్ శ్రీనివాస్, డాక్టర్ భీష్మ చారి నేత , క్యాతం వెంకటేశ్వర్లు, మెడికల్ రాజేంద్రప్రసాద్ ,నాగభూషణం, బూర రామచంద్రం, కుమార్, తాడికొండ సత్యం, ఆరకాల సదానందం, సింగం సోడాల రాజేందర్,గోపతి తిరుపతి, డాక్టర్ మాటేటి రాజు, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

## హ్యూమన్ రైట్స్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడి జన్మదిన వేడుకలు



(నల్గొండ జిల్లా ప్రతినిధి) షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్ :ఆగస్టు: 02నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం పేరూరు గ్రామ వాస్తవ్యులు నల్లగొండ జిల్లా ఆర్యవైశ్య యువజన సంఘం ఉపాధ్యక్షులు పేరూరు చెన్నకేశవ స్వామి ఆలయ కోశాధికారి హ్యూమన్ రైట్స్ పబ్లిక్ ప్రొడక్షన్ సర్వీస్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వాసవి క్లబ్ డిస్టిక్ ఇన్చార్జి యువ నాయకుడు కొండూరు శోభన్ బాబు ఆర్యవైశ్య యువ నాయకులు జన్మదిన వేడుకలు01.08.2025 న హాలియా మున్సిపాలిటీ పరిధిలో ఆర్యవైశ్య సంఘ ఆధ్వర్యంలో వాసవి క్లబ్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జన్మదిన వేడుకలను నిర్వహించారు ఈ సందర్భంగా కేక్ ఫ్రూట్ కట్ చేసి శాలువాతో సత్కరించారు